

[illegible]

టీక

(ఏకాదశీ మహాత్మ్యము)

అవసరాల శేషగిరిరావుగారిచే

రచియింపబడినది.

ప్రకాశకుడు

కొండపల్లి వీరవెంకయ్య

బుక్సెల్లరు, రాజమండ్రి.

రెండవకూర్పు 1000 ప్రతులు.


కాకినాడ.

కోటమర్తి చినరఘుపతిరావుగారిచే

కాకినాడ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.

1925.



ఈ నాటకమునందు వచ్చు పాత్రములు.

పురుషులు.

రుక్మాంగదుడు—కథానాయకుడు.

నారదుడు } మునులు.
సూతుడు }

యముడు.

చిత్రగుప్తుడు.

బ్రహ్మ.

విష్ణువు.

మహేశ్వరుడు.

ధర్మాంగదుడు—రుక్మాంగదుని కొడుకు.

మంత్రి.

స్త్రీలు.

మోహిని—కథానాయిక.

సంధ్యావళి—రుక్మాంగదుని పట్టపుదేవి.

చంద్రరేఖ—ధర్మాంగదుని భార్య.

సరస్వతి.

N. B. భటులు మొదలైనవారు సందర్భానుసారముగ వచ్చుచుందురు.

నాంది

శా. శ్రీ రాముఁ ఋషిసేవ్యమాన చరణుఁ

సేవింతు నశ్రాంతముఁ

మారీచుం బరిమార్చి తాటకిని బా

మర్దించె లోకంబునన్

తేకే మాడఁగఁ జోద్యమయ్యె నహహా

లీలల్ కదా బాలుఁడే

నీ తేజోమయుఁడు యాదిదేవుఁ డితఁడౌ


నే పేద నెల్లప్పుడున్.

గీ. ఆ రఘుకులోద్భవుఁడు సదా నాదరించి

సకలశుభములు నిచ్చుచు సచ్చరిత్రు

లైన, యీ సభాసదులను ననవరతము

బ్రోచుచుఁగావుత నీదక పుడమిఁ బ్రేమ.



శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.



ప్రథమాంకము.



ప్రదేశము:—విదిశానగరమునందలి రాజసౌధము.

[ప్రవేశము:—రుక్మాంగదుఁడు, మంత్రి]

రు—సచివవరేణ్యా!

సీ. సతతము హరినామ సంకీర్తన మొనర్చి
పొలఁగుటకన్నను మేలుకలదె?
నిరతంబు భక్తితో నీరజాక్షుని పాద
సేవఁ జేయుటకన్న శ్రేయమేమి?
అనవరతము మది నా మహావిష్ణునిఁ
బూజసేయుటకంటెఁ బుణ్యమేది?
నిత్యమాహరమేసి నియతి నంజలిమోడ్చి
మ్రొక్కుచుండుటకన్న మోక్షమేమి?
గీ. కాక, ఫలమేమి? జన్మంబు కాకమాని
పక్షిజాలము ల్బ్రతిమి బ్రదుకవొక్కొ?

కర్మఫలమును దప్పించి కడకు ముక్తి
మార్గమునకుఁ ద్రోవ హరినామంబు సుమ్ము.

ఇంతియేకాక,

సీ. భక్తవర్గము లెట భజియించుచుందురో
యచ్చోటఁ దాండవ మాడుచుండు
సత్యవాగ్దీక్షతోఁ జరియించు మనుజుల
చెంతఁ జెలఁగు సదా శ్రీవిభుండు
పరులను దనవలె భావించి వర్తించు
సదయహృదయులను సన్నుతించు
సన్మార్గవర్తనుల్ సంచరించెడుచోట
పరవశత్వము నొంది పఱఁగునచట
గీ. ఆదిమధ్యాంతరహితుఁడా యనఘు నీశు
వర్తనంబును దెలియంగ వశమె? సురల
కైనఁగాక జలజగర్భు కైన నట్టి
దేవదేవుని మఱచినఁ దెరువు సున్న.

ఆహా! అనయమ్ము భక్తిమార్గపు దర్శకులై, యితరచింతలు లేక, నిబిడీకృతమైన నిర్జనారణ్యంబుల నివాసమేర్పఱుచుకొని, యానారాయణ పదారవింద సేవఁ జేయుచుఁ గొందఱు వాయువును భక్షించుచును గొందఱు ఆకునల మాహారముగఁ గైకొనియు, జీవించుచుండెడి, యా మహామునీంద్రుల పుణ్యమేమని వర్ణింపఁగలము? అందువలననే యా మహానుభావుండగు పరమేశ్వరుఁడు, సదా భిక్షులఁదరిఁ జేరి, కొల్చుచుండును. ఎన్ని సంపదలున్నను, నెన్ని యిహలోకసౌఖ్యము లొసఁగూడుచున్నను నామహాత్ముని గొల్వకున్న నిరర్థకమే కదా.

మం — ఇక్కారణంబుననే యాభగవానుఁడు తనకును తనభక్తులకును భేదములేదని నుడువుచుండును.

రు—

సీ. కమనీయమణిమయ । కనకసౌధము లేల ?
శ్రీనివాసుని పద । చింత లేక
మూల్యంబుఁ గనలేని । మోటువస్తువు లేల
శ్రీహరిఁ గొల్వక । చెలఁగుచున్న
వివిధరీతులఁగన్న । విద్యల వేటికి
పద్మాక్షు చరితముల్ । పఠన లేక
నిండారభుజియించి । నెగడొందు తను వేల
సర్వేశు భజియించు । శక్తి లేక

గీ. అన్నియు నిరర్థకంబులౌ । యనఘ వీడ
పాపవహ్నిని దాటఁగ । వలనుపడునె?
సకల మాతండె యనిమెచ్చు । సన్మునీంద్రు
లెల్లఁ బొందరే సౌఖ్యంబు । లెల్ల వేళ.

మం—మహాత్మా! ఎల్ల వేళల మీకడనేయుండి, మీ సేవఁ జేయుటచే నెంతయు ధన్యుఁడనైతినిగా. అందువలననే పుణ్యాత్ములఁ దరిఁ జేరినంతనే, పుణ్యము లభించునని చెప్పెడు బుధుల పలుకు లన్నృతములగునా ?

—మంత్రివర్యా ! మనరాజ్యమునం దెల్లరును, బాలనంబున సుఖములందుచు, సంతసమునఁ గాలముఁ బుచ్చుచున్నవార లే ?

మం—ఎట్టికొఱంతలును లేక యున్నవారలు.

ఏమరియుండనోప రెప్పు । డెవ్విధిఁజూతమటంచుఁ దల్చినన్
పామరులాది సర్వజన । భావన లేమని విన్నవింతు మీ
నామమెయెంచు భక్తిమెయి । నమ్రతజూపుచు మ్రొక్కుచుండు రే
క్షేమముగాంచునట్టి నృపుఁ । బ్రీతినిగొల్వరె ? యెల్లరున్ సదా.

రు—ప్రజలసుఖమే మనకు సుఖకరము. వారికి దుఃఖము సంభవించిన మనకుంగాదా? అట్టి ప్రేమయే లేనియెడ నృపునికి నరకము ప్రాప్తముగాదే? ఎట్టి పాతకమునైన నెట్లునో విడనాడ నగునుగాని, రాజు మదాంధుఁడై పాలనమున నజాగ్రత్తతోనుండి పాలితుల హింసించుచుండిన నామహాపాప మెన్నిజన్మముల కైన విముక్తియగునా? ఇదియునుఁ గాక 'యథా రాజా, తథా ప్రజాః' అను శాస్త్రోక్తిగ, రాజునడవడిక యెట్లుండునో దాని ననుసరించియే ప్రజలును వర్తింపుచుందురు. నినుఁబోలు సత్పు రుషుఁగూడి రాజ్యమేలుచుండఁ గొఱంతలును, రాజునకష్టా దులును ఘటిల్లునా?

మం—నన్నింతగఁ బెద్దఁజేసి పల్కిన నేనెంతవాఁడ? ఇదంతయుఁ దయా కటాక్షమే కాని, వేఱొండు కాదు.

[ప్రవేశము: సేవకుఁడు]

సేవ—రాజేంద్రా! ఎవ్వరో యొకముని వచ్చి ద్వారమువద్ద వేచి యుండెను.

[రాజు వేగ వందనములర్పించి, తోడ్కొనివచ్చి యుచితాసనాసీనునిఁ జేయును]

రు—మహాత్మా! భవద్దర్శనంబున నేనును, నా రాజ్యములోని ప్రజ లెల్లరును పావనత్వము నొందితిమి.

గీ. ఎట్టినోములు నోచఁగ నిట్టిఫలము
కూడెనో నేఁడు మౌనీంద్ర కోర్కులన్ని
తీరుతరుణము ప్రాప్తించెఁ దెలుపవశమె
నాదు సంతస మిప్పుడు న్యాయమేల.

సూతుఁడు—రాజా! నీయొక్క సద్గుణము లెంతయో కాలముండి వీనులవిందుగ వినుచు, నెన్నఁడు నినుఁగందునోయని వేచియుండ

నేటికి సమకూరెను. నీ రాజ్యపాలనము చక్కఁగా జరుగుచు న్నదా? అందఱును సుఖులంబుగ నున్నవారలే?

హ.—విశ్వామిత్ర మునిముఖ్యులు మీవంటి సంయమివరుల కృపవలన నిక్కట్టులు దరిఁజేర సాహసింపునా? శక్తివంచన లేక నీతిని బ్రజా పాలన సేయుచు నుంటిని. మునితిలకమా! ఎంతకాలమునుండియో నాకొక కోరిక కలదు. దానిని దీర్చుకొనుటకు సమయము వచ్చెను. నాయందు గృపాంతరంగులై, నామనోరథమును దీర్ప వేడెదను.

వి.—దీనికింతగ సంశయింప నేల? సత్వరంబుగఁ జెప్పుము.

హ.—స్వామీ సకలశాస్త్రపారీణులకు దానికి [illegible] యాగము వేరొండైనఁ గలదా? మహాత్మా!

గీ. అశ్వమేధము సేయఁగా నెంచితి నని
శక్తి నవమానసం జేయంగఁ బ్రజల కగును
అట్టి [illegible] దానికై [illegible]
వెల్పి కావవే మానిని ధీరచరిత.

వి.—(తనలో) ఆహా! ఏమి యితనిభక్తి! ఈతని [illegible] కోరంగనే నా మనంబెంతయు నుల్లాసంబునఁ బొంగుచున్నయది. (ఆలోచన నభినయించి ప్రకాశముగా) రాజేంద్రా! నీవడిగిన ప్రశ్నం బున కుత్తరము చెప్పుట నాకు కర్తవ్యము. అయినను, నేను [illegible] విన్నట్టియుఁ జూచినను నశింపఁ జేయునట్టియుఁ బా మాత్ముని కృపకుఁ బాత్రులఁ జేయునట్టియు నుకవ్రతము కలదు. దానిఁ దెల్పెదను. శాస్త్రోక్త [illegible] నిరాటంకముగ [illegible] నేక సాధనములున్నవి. అందు బహుమూల్యమైనదియు, సత్ఫల ఫలముకలదియు నగు తపము నీవాచరింపుము. అదే [illegible]

సీ. పాపపంకాద్యాటవిన్ / బరిమార్చ గొడ్డలి
వంటిది రాజ! యీ / వ్రతమొసుమ్ము
దుఃఖామలంబగు / దుర్భర సంసార
వారధిదాఁటెను / వ్రతముసుమ్ము.
ఆశ్రయించినవారి / కాదరణమొసఁగి
సకలకోర్కులనిచ్చి / చనెడువ్రతము
జలజాక్షు మెప్పించి / సామీప్యమును జేర
సుభ్రమా త్రోవ యీ / సువ్రతంబు
గీ. అదియె యేకాదశీవ్రత / మనఁగనొప్పు
నెన్న శక్యమె? శక్తిని / నిహపరముల
సర్వసౌఖ్యంబు లొనఁ గూర్చి / సంతసంబు
నిచ్చి కాచును రాజేంద్ర / యీవ్రతంబు.

రు.—(మౌని పాదములమీఁది కొఱఁగి) పతితపావనా! కడుధన్యుఁడనైతిని. ఏమి నా భాగ్యము! ఇదియే కదా సుదినము. ఏనిప్పుడు సంతసాంబుధి నోలలాడుచుంటిని. ఆర్యా! దాని నొనర్పఁదగు విధానమును దెలియఁజేయఁ బ్రార్థించుచున్నాఁడను.

నా.—ఇందశక్యములగు పను లెవ్వియును లేవు.

గీ. దశమినాఁ డేకభుక్తము / ధరణిపాల!
భక్తి నేకాదశిని నుప / వసమునుండి
జాగరముఁజేయ రాత్రిని / జనును బిదప
ద్వాదశిని నన్నదానంబుఁ / దల్పవలయు.

ఇట్లు వీడక భక్తియుక్తముగఁ బ్రతియేకాదశిని వ్రతమ్ముసల్పిన నందువలనఁ గల్గెడు ఫలమింతింతయని చెప్పవశముకాదు. ఇది నీపూర్వపుణ్యఫలవశమున లభించెను.

రు.—మహాప్రసాదము.

గీ. ధన్యులెంతయు చేసిరే ! దాల్మినుండె
నాదుమానసం బిప్పుడు ! నరకకూప
మెట్లు దాఁటుదునోయని ! యెంచుచుంటిఁ
గలరె? నముఁబోలు ధన్యులు ! కరుణహృదయ!

సూ—రాజా! ఇఁక నేఁబోయివచ్చెదను. శుభములు కల్గుఁగాత.

రు—చిత్తము.

(సూతుఁడు నిష్క్రమించును.)

రు—మంత్రిశేఖరా! చూచితివా ఈమానీంద్రుని దర్శనమగుటచే నెట్టిఫలము చేకూరెనో? అశాశ్వతములగు నీయిహలోక సౌఖ్యమునఁబడి యెన్నినాళ్ళున్నను దనివితీరునా? అందువలన నే జ్ఞానేంద్రియంబు నడుగునిడ భయమందుచుంటిని.

చం. అనయముఁ దప్పకుండ వ్రత ! మాచరణన్ దగుభక్తియుక్తిగన్
యొనరుపఁగల్గు ముక్తియిది ! యెప్పగునంచుఁ బ్రజల్ వినన్ సదా
మనమున నిల్పి యావిధిసి ! మానక యాచరణంబొనర్ప శా
సనమును బెట్టి యెప్పుడును ! సమ్మతియే యిది సద్గుణోత్తమా.

మం—(వినయముతో) భూమిపాలా! మీకన్న సత్కీర్తిపరులుందురా? ఇందుచే నందఱును భగవానుని కరుణకుఁ బాత్రులగుదురు కాదా! తప్పక యట్లొనర్చెదఁ.

రు—రేపే కృష్ణాదశమిదివసము. ఈదినమునను, యింపుమిపయ పల్లరకుఁ జెల్లమగునట్టుల నాయాజ్ఞగఁ బాటించునుపుము.

మం—చిత్తము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

యవనిక జారును.

[తెరతో]

ఇదుంగో! ఇనండి ఈయేకాదశిని. రేపేకాదని. ఈపోల యొక్క పూటమాత్రమే భుజించి, రేపుగవాచముండి, యెల్లుండి పారణచెయ్యాలంట. ఇది రుక్మాంగద మహారాజుగారియాజ్ఞ. అట్లుచేయకపోతే శిచ్చిత్తారోహో! (అని డప్పునొకదాని వాయించుచు దండోరా వేయును)

ద్వితీయరంగము:—భజనమందిరము.

[రుక్మాంగదుఁడు, కొందఱిభక్తులుంగూడి భజనసేయుచుండును.]

రు—(స్వామికెదురుగ నిలచి)

ఉ. స్వామిరో! నిన్మదిన్ గొలతు | సాఁగి మొనర్పఁగ నీవ్రతంబు నే
పాయుఁడన్ గృపన్ సతతముఁ | బాలనఁ జేయుము భక్తపోషకా
ఏమరియుండనోప మఱి | యేవిధిఁ గష్టము లెన్నిబుట్టినన్
కాయముఁ బాప నీ వెగతి | గాచినఁ గావక యూరకుండినన్.

సీ. ఎవ్వేళ నీనామ | మింపార భజియింతు
నావేళ నూతన | మమరుచుండు
ఏక్షణంబున నిన్ను | నీక్షించుచుందునో
సకలంబు నీవయై | సంస్మరించు
ఎన్నఁడు నిన్పూజ | యింపు దీరఁగఁ జేతు
నదియె నాసుఖముల | కాటపట్టు
నిన్మదిఁ గొల్వక | నీచవృత్తులఁ బోవఁ
గలనైన మఱువను | గమ్మలనయన

గీ. సర్వసముఁడవు దేవ! యీ | సకల మీవె
కనులఁ దెఱచిన సృష్టియౌ | కనులమూయ
నాశనంబగు లోకముల్ | యీశ! నాదు
తప్పిదంబుల నైపవే | తాల్మితోడ.

దేవాదిదేవా! ఈప్రపంచం బెవ్వనిచే సృష్టింపఁబడెనో, యెవ్వని మాయచే నిండి కపటనాట్యము జరుపఁబడుచుండెనో, భక్తపరాధీనుం డననెవ్వఁడొప్పునో, యట్టిపరమాత్మ స్వరూపుఁడవు నీవేకదా మహాత్మా! తండ్రీ! అనంతమగు నీసర్వజీవకోటి కాధారభూతుఁడ వీవు కాదా? నీనామ మెన్నిమాఱు లుచ్చరించినను దనివితీరునా? ఎన్నిసారులు నీపాదములఁబట్టి భజించినను, వీడిపోవ బుద్ధిపొడమునా? ఓపరబ్రహ్మ స్వరూపా! ఆదిమధ్యాంత రహితుఁడా! నిత్యానంద నిత్యస్వరూపా! నీకు నమస్కారము. తనయులయం దెట్టి తప్పిదములున్నను సైరించి బ్రోచుట తండ్రులకు విధికాదా?

(అందఱునుగలసి భజనసేయుదురు.)

[ప్రవేశము — నారదుఁడు]

ఓహో! ఏమిది? ఎచ్చోటఁ జూచినను బరమేశ్వరుని నామమునుఁ బఠనసేయువారలే. ఏప్రాంతమునఁ గాంచినను నేకాదశీవ్రతములొనర్చి, పారణసేయువారలే. ఎక్కడఁ దిలకించినను నన్నదానములే.

రుక్మాంగదునివంటి భక్తుఁ డీకాలమున నెవ్వఁ డీలోకంబున నున్నట్లు కాన్పింపఁడు. తానొనర్చుటయేగాక, తనరాజ్యము నందందఱిచేతను జేయించుచుండెను. ఇఁక నాయమునిలోకము నిరర్థకమే.

అయినను యీరాజేంద్రుని భక్తి యెంతవరకునిల్చునో, శోధించి చూడవలెను. అప్పుడుకదా నిజమైనభక్తుఁడని తలఁచుట. ఇందులకేమి సేయవలయును? (ఆలోచన నభినయించి)

తెలిసినది. ఇప్పుడేపోయి, యాకోరికను నెఱవేర్చుకొందును. ఇందువలన, నన్నియు సమకూరుననుట నిక్కము. పాప మారాజేంద్రు నకారణముగ నిడుమలఁ ముంచు టేటిన్యాయము. అయిననేమి? కీర్తివడయును.

(నిష్క్రమించును.)





శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.



ద్వితీయాంకము.



యమలోకము.

[ప్రవేశము:—యముఁడు, చిత్రగుప్తుఁడు]

య—చిత్రగుప్తా! ఈరీతి నెన్నఁడును నిరర్థకులమై కాలమునుబుచ్చి యుండలేదు. ఆరుక్మాంగదమహారాజెంతటి పుణ్యాత్ముఁడో కదా! తానేకాక, తనరాజ్యమునఁగలఁ ప్రజలందఱిచేతను, వ్రతములలో నెల్లనుత్తమంబగు నేకాదశీవ్రతమును జేయించుచున్నాఁడు. అందుచే మనకును జాలభారము తగ్గినది.

[యమభటు లొకనిఁ గత్తులతో ముందునకుఁ ద్రోయుచుఁ దోడ్కొనివత్తురు]

య—చిత్రగుప్తా! ఈతఁ డెప్పు డెట్టిపాపము లాచరించియుండెనో తెల్పుము.

చి—(పుస్తకము నొకదాని నిటునటుఁ దిలకించుచు) యమధర్మరాజా!

గీ. తల్లిదండ్రులపల్కులు తలఁప కెపుడు
అన్న మిడకుండె నీపురు సాధుమండు

ధర్మమనుమాట నెఱుఁగఁడు కే ధర్మరాజ!
అట్టిదుష్టబుద్ధియసువుర్ము కే యరసినావ.

ఇంతియేగాక, బ్రాహ్మణకులమం దుద్భవించియు మత్స్యమాంసములను దినుచుఁ గల్లు సారాయిలను ద్రావుచు, మత్తెక్కి తిరుచుచుండెనే కాని యొక్కనాఁడైన నాభగహానుని నామమైనఁ దలఁచి యెఱుఁగనిపాపి; మిత్రులకపకారముల నెంచుఁ గృతఘ్నుఁడు; పట్టెడన్నమితరులకుఁ బెట్టని కుటిలస్వభావుఁడు.

య—భటులారా! ఈపాతకుని గొనిపోయి, వాడియగు ఱంపములచేఁ గోసియు, రక్తవాహినులముంచుచును, గొడ్డళ్ళచే శిరమును ద్రుంచియును, క్రిమికీటకాదుల నాహారముగ నిచ్చుచును బాధింపుఁడు. దీసికొనిపొండు.

జీ—అయ్యో! ధర్మరాజా! బుద్ధి జాడ్యంబున నట్టిపనులొనరించియుంటిని. ఈమాఱు క్షమింపుము. ఇంకెన్నఁ డిట్టి దుష్ప్రవర్తనలఁ గలనైనఁ దలఁపను మహాత్మా!

య—ఇఁకెన్నఁడుఁ జేయకుండిన నింకెన్నఁ డిట్టి శిక్షయే లేకుండును. ఇప్పటి కనుభవింపకతీఱదు. భటులారా! ఏలయీకాలయాపన వేగముగఁ గొనిపొండు.

(యమకింకరు లాజీవునిఁ గొనిపోవుదురు.)

నారాయణ నారాయణ నారాయణ భగవన్
నారాయణ నారాయణ నారాయణ శ్రీమన్

[అనిపాడుచు నారదుఁడు ప్రవేశించును]

య—(లేచిభక్తివినయములతో) మునికులతిలకా! నారదా! నమస్కారము.

నా—ఇష్టకామ్యార్థసిద్ధిరస్తు.

య—ఆర్యా! త్రిలోకసంచారులకు మీకు, నవవైకుంఠంబునఁ గల క్రొ
వింతలేమైనఁ దెలుపవేఁడెదను.

నా—వింతల కేమిగాని, నీలోకమే వింతగఁ గాన్పించుచున్నది.

ఉ. పాపులు లేరొ యీభువిని బ్రాఁతియు నంగన కీడుఁ జాలవో?
ప్రాపుసపీడ నెంచితివొ పాపము లెక్కల పార్థమయ్యె యీ
రూపముఁ జూడ నేల నిఁకఁ బాపుల సంఖ్యయు హెచ్చుచుండ
పాపము పుణ్యమంచు నెఱి పన్నిన నోఁపను మెట్లులోర్తువో

య—నారదా! మీకుఁ దెలియని ధర్మములు కలవా? అయిన నడు
చుంటేరి కానఁ జెప్పెదను వినుఁడు.

గీ. సత్యశీలుఁడు సద్గుణ సచ్చరిత్రుఁ
డనఁగ నొప్పు రుక్మాంగదుఁ డవనిఁ గలఁడు
అతఁ డేకాదశీవ్రత మాచరించు
నెల్ల వేళల భక్తితోఁ దెల్లగాను.

అతఁ డొక్కఁడే యట్లు చేయుట సహజమే. ప్రజలందఱుఁ జేసెదరు గా
నట్లు చేయించు చుండెను. అందువలన నాకించుకయును బనిలేక నిర్వ్యాపా
రముగ నుంటిని.

నా—(తనలో) ఇదియే సమయము. ఈతని నిష్ఫలు పురికొల్పెదఁ
గాక. (ప్రకాశముగా) ధర్మరాజా! ఏమీ? నీవల్పుఁడవు. రా
లేవ? సూనృతవ్రత మేల? భామాదుల పెన్నగలాని భోగంబు
లున్మత్తులై రాజ్యాధికారులనుఁ బాయని భక్తాంధులై యో
మోగుల వివశతను గనకయునావు. ఇట్టి నాస్తికుఁడయు ధర్మ
పరిపాలనయందు దాక్షిణ్యములేని వాఁడ నీవే యిట్లు నుడివిన నేమని
వాఁడ?

య—మునీంద్రా! అట్లుకాదు.

సీ. పరమేశు నిత్యము భక్తితోఁ గొల్చుచుఁ
బఱఁగుచునుండెడి భక్తులచట
అన్యభామలు తల్లు లని యెంచి వర్తించుఁ
భావము లెందఱో ప్రజలఁ జూడ
ఎట్టి యాపద్దైన నెన్నఁడైనను నసత్య
మాడి యెఱుంగని యట్టి జనము
రాజాజ్ఞ జరపాఁట రాదని తలపోసి
సంచరించెడు మహా సజ్జనులును
గీ. అట్టిపుణ్యాత్ములను జేర నగునె నాకు
దుష్టులున్నను బట్టియుఁ ద్రోయఁ జాలు
నరకకూపమెకాని యా నళినగర్భు
గోరి భజియించువారిని గూడ వశమె.

నా—నే నమ్మఁజాల.

య—నామాటలు మీకు విశ్వాసమే లేకయున్న నా సృష్టికర్తనే యడిగిన నాపల్కులయందలి సత్యమును గ్రహింపఁజాలుదురు.

నా—ఏమొక్కఁడనే యొంటిగాఁ బోనేల? ఇరువురమును బోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

రెండవరంగము:—సత్యలోకము.

[ప్రవేశము—బ్రహ్మయు, సరస్వతియు.]

స—నాథా! ఆవిష్ణునెప్పుడును విన్నను, సాంగము కాకుండుట యేగాక, తనివితీరుట లేదుకదా! ఈ నాఁడు తీరికగానున్నారు, వింత యగు నొకకథను జెప్పుఁడు.

బ్ర—తపస్వీ!

సీ. ఆమహావిష్ణు చరితంబు లఘుమతిఁ బొగడ
వినినకొలఁది నీకుఁ దెలుపుదు వినుముఁ గొల్చి
తెలుపశక్యమె నాకును తెలిసినంత
తేటపఱచెద వినుము మతి తృప్తి కాఁగ.

ఆమహానుభావుఁ డెన్నియో యవతారములఁ దాల్చెను, దాల్చుచున్నాఁడు, దాల్చఁగలఁడు. అతని మహిమంబులఁ గన నెవరికిని సాధ్యము కాదు. తొల్లి యొకనాఁడు, సురాసురులకు శత్రుత్వమేర్పడ, నసురుల నడఁచియుంచుటకు, సురల కెన్నఁడు మృత్యువు లేకుండఁ జేయునని తలపోసి యాదిమాధవుఁడు తనమాయచే రాక్షసావళినిగూడఁ బురికొల్పి, సముద్రంబున నమృతంబు కలదనియు, దానిఁ ద్రావిన, జావుకలుగదనియు బోధించి, దేవతలచేతను, రక్కసులచేతను, మందరగిరిచే వారధిని మథింపఁజేసెను. అప్పుడందుండి యనేక వస్తుసముదాయ ముద్భవించెను. వాటినన్నిటిఁ జెప్పుటకుఁ జాలకాలము పట్టును. కొన్నిటిని జెప్పెదను వినుము.

హాలాహలము పుట్టి లోకంబులెల్ల దహింపఁజేయుచుండ, హరుఁడు దానిని మ్రింగివైచె. మఱికొన్ని పదార్థము లనేకము లుద్భవింప, నవి రాక్షసులందుకొనిరి. కడకు నమృతకలశ మొకటివొడమ దానికై సురాసురలు పోరఁదొడఁగిరి. ఆసమయమున మాయలమారియగు నా మాధవుఁడు మోహినీవేషమును బూని, పిశాచుల నెల్ల మోహింపఁజేసి తానుపంచియిచ్చెదనని వారినొప్పించి యాకలశమును గ్రహించి రాక్షసులనెల్ల మోహాంధులను జేసి యామృతమంతయు దేవతల కొసంగెను. అట్టిపక్షపాతము నుండుటవలననే యాతనికి భక్తపక్షపాతియను పేరుకల్గెను.

స — ఎంతయు ధన్యురాలనైతిని.

[ప్రవేశము—నారదుఁడు, ధర్మరాజు.]

(ఉచితాసనముల నధిష్ఠింపఁజేసి)

బ్ర—ఏమిది? మీ రిరువురును గలిసి వచ్చుటచే నేదియో కార్యార్థులై యేతెంచినటులఁ దోఁచుచున్నది.

నా—మాలో మాకొక సంశయము గల్గ నది మీవలనఁ దీరునని యిందుఁ జేరితిమి.

ధ—ఈవేకదా సృష్టికర్తవు. అందుచే మర్త్యలోకమునఁగల నరుల వర్తనంబు లెట్లుండునో తెలియఁజాలుదువు. కాన, మాతగవుఁ దీర్పుము.

బ్ర—ఆవృత్తాంతమేమియో తెల్పకున్నఁ బ్రత్యుత్తరమెట్లు చెప్పగలను?

నా—ఏనింతకుము న్నితని లోకమునకుఁ బోవ నా నరకకూపమున నొక్కజీవియైన లేకుండెను. అందులకుఁ గతం బేమనియడుగ, నిప్పుడా పృథ్వి రుక్మాంగదుఁడను రాజు, నిత్యసత్యవ్రతమును గొనసాగించుచు, ననంతఫలము నిచ్చునేకాదశీవ్రతమును సల్పుచు నెల్లరిచేతను జేయించుచుండుటచేఁ దన కెల్లవేళలఁ దీరిక కలిగినదని నుడివియుండెను. రాజులెక్కుడనైన సన్నుతమాపద వారు కలరా? అని సంశయ కలితాత్ముఁడనైతిని. నీదరిఁ జేరుట కిదియేకారణము.

బ్ర—నారదా! నీవు నుడివినట్లు రాజు లెందరైన నుండవచ్చును కాని రుక్మాంగదుఁ బట్టివాఁడు కాఁడని నొక్కి వక్కాణింపవచ్చును. ఆతఁడు సదయహృదయుఁడు నిత్య మా పరమేశ్వరునే ధ్యానించుచుండును. ప్రజలను గన్నబిడ్డలభాతిఁ గాపాడుచుండును. ఎన్నఁ డనృతమాడి యెఱుంగని పుణ్యాత్ముఁడు.

నా—జనకా! మీరిట్లు నుడివిన నేమను వాఁడ. ఇందుల కేమైనఁ దగిన నిదర్శనమును జూపినఁగాని నా సంశయము తీరకుండును.

బ్ర—(ఆలోచన నభినయించి.)

[జగన్మోహినియను నొకవనితను సృష్టించును.]

నా—(తనలో) అహా! ఏమి? యీతని సృష్టి వైచిత్ర్యము? ఈబ్రహ్మ మానసపుత్రి యెట్టివానినైన మోహింపఁజేయుననుటనిక్కము. ఇందుచే రుక్మాంగదుఁ డస్మృతమాడిన నాకోర్కె నెఱవేఱి నాపంతము చెల్లును. అట్లుకాదేని యామహాత్ముని కీర్తి ముల్లోకంబులఁ బ్రకాశించును. ఏమైన సంతోషమే.

జగ—(బ్రహ్మనుగాంచి) జనకా! నన్నేల సృజించితివి? నేఁజేయఁదగు పనులేమియో యానతిండు.

బ్ర—పుత్రీ! నీవలన నొక్కమహాత్కార్యము జరుగవలసియున్నది. ఇందులకై నిన్నీసమయమున సృష్టింపవలసివచ్చెను.

జ—ఏమది?

బ్ర—గీ. ధరణి రుక్మాంగదుండను ధన్యుఁడుండె
పఱఁగునాతఁడు భక్తుఁడై పలుతెఱఁగుల
మోహముననుంచి యాతని మోసపుచ్చి
వన్నెకెక్కుము పుత్రికా బయలువెడలి.

జ—(విచారము నభినయించుచు) ఇదియా! నేఁజేయఁదగు కార్యము. నాయందుఁ గృపాంతఃకరణులై నన్ను పంపుఁడు.

బ్ర—ఇందు నీవు శంకింప నగత్యము లేదు. మహాపుణ్యాత్ముఁడగు నాతని జేపట్టితివేని తప్పక స్వర్గసుఖము లందఁగలవు. ఈజన్మలోనే నీకు ముక్తిలభించును.

గీ. సంశయంబును విడుము సంయమీంద్ర
నాతనికి గూడ నిహపర యాశలన్ని
తీఱుఁగావున జనుము వేఱుచింతఁ
వల్దువలదింక నాయాజ్ఞఁ దప్పవలదు.

తృతీయరంగము:—అరణ్యసీమ.

[ప్రవేశము:—నారదుఁడు, రుక్మాంగదుఁడు.]

రు—మహాత్మా! యింక నెంతదూరమేగవలయును?

నా—రాజా! త్వరపడెద వేల? సమీపించుచుంటిమి.

రు—ఆర్యా! ఇట్టి దారుణారణ్యంబున, మనుజులకుఁ జొరనశక్యమగు నట్లు, యిచ్చోట నాదేవాలయముండుట కేమికతము?

నా—ఏమంటివేని, తెల్పెదను వినుము. అతీతమగు నీమాయాలోకన కౌతుకంబున, నెన్నియోవాంఛలు కల్గుచుండ మోహవారధిని మునింగి, భక్తిమార్గావలంబకులగుటయే దుర్లభము. ఇతరము లేమియుఁగన్నులకుఁ గాన్పింపకున్న నట్టియాసక్తియేపుట్టదనుట నిక్కము.

రు—అందువలననే మునీంద్రులెల్ల నిట్టిప్రదేశముల నివాసమేర్పఱుచు కొని, తప మాచరించుచుందురు.

నా—అందువలననే—

రు—అయ్యా! నాయీ రాజ్యభారమునువీడి, మిముబోలు మహా మునీంద్రులచెంతఁజేరి, నిరతము భక్తి నా భగవానుని ధ్యానింపుచు, వర్తింప బుద్ధి వొడముచున్నయది.

నా—(తనలో) ఓహో! ఈతని నెట్లైన భక్తినుండి మరల్పవలెనని, మేమెంచుచుండ, నంతకంతకు వృద్ధియగుచున్నయది. ఏనిందూ రక తలపడితినేకాని, నిరర్థకమగుట సత్యము. అయిన నొప్పించి చూచెదను. ఈ రాజేంద్రుఁడు పరకాంతలఁ గలనైనఁ దల్పని యట్టిమహానుభావుఁ డేరీతి నామోహినిని గామించునోకదా.

రు—నారదమునీంద్రా! ఏమియో మనమునఁ దర్కించుచున్నటులఁ దోఁచుచున్నది.

నా—ఆలోచింపఁ దగుకార్యము లెవ్వియును లేవు. వడివడిగాఁ బోదము రమ్ము.

రు—చిత్రము. మునీంద్రా! ఈ ప్రాంతమున నెచ్చటనుండియో మను జులసందడియగుచున్నది. అదేమియో తెల్ప వేడెదను.


నా—అది యొక మునియాశ్రమము.


రు—అందొక మా ఱెగుదమా?

నా—వలదు. ఇప్పటికే చాలతడవైనది. తిరిగివచ్చు వేళఁ బోయి చూడ వచ్చును.

రు—అట్లైనఁ బోదము నడువుడు.

(ఇరువురును నిష్క్రమింతురు.)





శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.

తృతీయాంకము.

అరణ్యమున నొక దేవాలయము.

[మోహిని పూజలు సలుపుచుండ, రుక్మాంగదుఁడు, నారదుఁడు ప్రవేశింతురు.]

రు—ఆర్యా! ఇదియేనా మీరునుడివిన దేవాలయము.

నార—అగును. రాజా! యిచ్చోట,

గీ. భక్తిమెయి పూజలనుజేసి పరఁగుమన్న
సప్తకామార్థ సిద్ధిని నెన్నదరమె
దేవదేవునిఁ గొల్చెడి ధీరులెవరు?
ఆపదల్ కడపియు ముక్తి నందలేరొ?

రు—ఏమి నాపుణ్యము? లోనికేగుదమా?

నా—అభ్యంతరమేమి? పోయి దేవుని దర్శింతము రమ్ము.

(ముందు నారదుఁడు, పిదప రుక్మాంగదుఁడు లోనికరుగుదురు)

(రుక్మాంగదుఁడు మోహినిఁగాంచి) (నివ్వెరపాటుతో నారదునిగాంచి

రు—ఆర్యా! ఈబోటి యెవ్వతెయో?

సీ. పూర్ణిమశశిబింబ । మో యనమెప్పెడు
నగుమోముకాంతులు । నల్దిశలను
వెదజల్లుచుండెగా । వేల్పుకత్తెయొ కాక
యింపుమించు జనులజా । యిలను వేల్పొ
భగవతారాధనల్ । భక్తితోసలుపంగ
గల్గియుండెను యిట్టి । కాంతి కనుల
మిరుమిట్లు గొల్పుచు । మేరమీరియునుండె
కలఁతజనించెను । కాంతయెవతొ

గీ. కలరె యిట్టివనితలెందుఁ । గలచిచూడ
పాపమైనను వెఱువక । పల్కుచుంటి
యిట్టివెలయాండ్రఁ జేపట్టు । టరసిచూడఁ
బూర్వజన్మమొనర్చినఁ । బుణ్యమెంతొ.

నా—అగును. ఈమెను దప్పక జగన్మోహినియనదగు.

ఉ. సుందరనీలకాంతులతో । సోయగమైన శిరోజముల్ వడిన్
అందముఁజూపమించు వద । నాంబుజమంటుచు గేలిసేయగన్
మందముతోడ [illegible] నహా । మారుతమెంతయొ సాయమై యటన్
వింతను జేయఁజూడవయొ । వేడుకకైనను నేత్రపత్రముల్.

(సందడిచే వెనుకకుఁదిరిగి వారినిగాంచి దిగ్గునలేచి నిల్చును.)

రు—(మోహిని సౌందర్యముఁజూచి తనలో)

చం. వడివడిఁ జెంతకన్పి యటు । భామిని త్రోయగవాలుచూపులన్
కడుముదమందు మానసముఁ । గప్పఁగఁజొచ్చెను నంధకార మి
య్యెడ ననుఁ గాచిప్రోవఁదగు । నింతివి నీవగుఁగాదె న
న్నిడుములఁబెట్టఁ బాడియగు । నొంచుటసెల్లునె కాంత యీవిధిన్.

ఆహా! ఏమి? యీవనితా సౌందర్యము ఈమె లావణ్యమును వర్ణింప నాదిశేషునకైన శక్యము గునా? దగ్గరకుంబోయి యడుగుదునా? అడిగిన దేవకాంతయైనం గిరుకం బూని శపియించునేమో? ఏమి సేయువాడ. ఏమైనను ముందుగ నీమె యెవరో యరసెదంగాక.

(ప్రకాశముగా)

గీ. వనితయెవ్వతె వౌదువో? వనమునందు
జేరి చరియింప నొంటరిం జింతలేమి?
నిండుజవ్వనివగునట్టి నెలత పీవు
పూజలను జేరం గతమేమి పువ్వుబోణి.

నా—(తనలో) ఈతడు నిజముగ మోహమునం దగుల్కొని యంధుండయ్యెను. నే నవలకుంజని, వీరిసంభాషణలం దిలకింతును.
(నిష్క్రమించును.)

రు—మోహనాంగీ! పరులతోం బల్కనని శపథమూనితివా? నీ వృత్తాంత మించుక తెల్పుము.

మో—(రాజువైపునకుం జూచి) మీర లెవ్వరు? ఏదియో నెపంబున, భగవతారాధనా ప్రమత్తనై యున్న మగువనగు నాయుదంతె మరయునంతటి హేతువేమి?

రు—వనితలైన నేమి? పురుషులైన నేమి? ఎవ్వరో తెలియంగోరుట తప్పిదమా. నా పేరు రుక్మాంగదుండందురు.

మో—(సిగ్గునభినయించుచు మెల్లగ) రాజులకుం గన్యకల నొంటిమై గాంచిన మోహించుట సహజ గుణమేకదా.

రు—ఈమె పల్కు లెంత చమత్కారముగ నున్నవి? ఈమె నుడువుల చేతనే, కన్యకయని బోధపడుచున్నది. ఓకన్యకారత్నమా! ఈ వెవ్వరవు? నీ నివాసంబెయ్యది?

మో—(తనలో) ఈతనిఁ గొంతవరకు నాశలఁ గొల్పుచుఁ గాలయాపనఁ జేసి, నాయిష్టానుసారముగ వర్తింతునని, శపథమొనర్చిన పిదపఁ జేరెదను. (ప్రకాశముగా) రాజా!

గీ. నిత్యసత్యవ్రతుఁడ వంట । నీతియగునె
యొంటిమై యున్న నాఁబోటి । యింతుల నిటు
పలుకరింపఁగఁ జెల్లునే । పార్థివేంద్ర
చాలుఁజాలును దరలుము । సచ్చరిత్ర.

రు—(ఇంచుక విచారముతోఁ దనలో) ఎంతచూడ నీమెకుఁ బురుష వాంఛయే యున్నట్టులఁ దోపకుండె. అట్లుగాక యీమగువ తొలుతదన మనంబెఱింగింపకుండ నిట్లు నన్ను వంచింపఁజూచు చుండెనో? ఏమనితలఁచుటకును వీలు చిక్కకుండె. అయిన నిట్లు పలికి చూచెదగాక. (ప్రకాశముగా) కాంతా!

గీ. పోక నిల్తునే యిచ్చోట । పొలతి నిన్నుఁ
బోలి వ్యర్థంబుఁ జేతురే । భువిని మనుజు
లెల్లఁ బోవిడ యౌవ్వన । మింతయైన
కాపురం బొనర్తురే యిట్టి । కాననముల.

మో—(తనలో) భువి నెంతటి ధీశాలురైనను, యెట్టిభక్తిపరులైనను వనితల వలలంజిక్కని వారుండుటయే యరుదు. అందువలననే, యాధాత యీకార్యమును జక్కపఱుప నన్నుఁ బుట్టించెను. ఇంతటితో నేనెట్లు మదిఁ దృప్తి జేసికొనఁదగును. ఒకవేళ నామెడ నీతఁ డెట్టి వాంఛతో నున్నను, తనభక్తిని, నిత్యసత్యవ్రతమును మానకున్న నేమిసేయుదానను. శక్తివంచన లేక యోడింప యత్నించెదను.

రు—సీ. ఈనాతి వదనాబ్జ । మేమని వర్ణింతు
ముద్దుఁ గొనుమటంచు । మోహపుచ్చె —

తృతీయాంకము.

పక్కను జేర్చుచుఁ జెక్కిలి నొక్కుచు
మక్కువ ముద్దాడ మనసుపుట్టె
ఈచాన కెమ్మోవి నింపారనంటియు
నధరామృతాపాన మందునెట్లు
ఈయింతి కన్దోయి నెట్లు ముద్దిడసగు
మరునివంచనఁ బుచ్చి మనసునచ్చి

గీ. నట్లు నిత్యంబు నీరామ నంటఁజేరి
స్వర్గలోకమున కెనయగు సౌఖ్యమునుఁ
నీచెలినిఁ బొందకుండిన నేమిఫలము
భారమా కాదె లోకము బ్రదుకఁ దేల?

మో—(పూజలచాలించి లేచి ప్రదక్షిణమొనర్చుచుండును.)

ర—సీ. ఈకాంతిదా మోము నింపార గడియుకే
యుదుతర సంపద లున్న నేమి?
ఈచెలి చనుగవ నీ చేతు లంటక
ఘనమగు రాజ్యంబుఁ గాంచనేమి?
ఈరామ కన్దోయి నోరూర ముద్దాడ—
కున్న నీలోకంబు సున్న కాదె?
ఈభామ కెమ్మోవి నెనసి నంటగలేని
మోహంబదేలను పుడమి నింక?

సకలభాగ్యంబు లడుగంటఁ జనగవలయు
నింతికా విది మనసి పూబంతికాని
కొమ్మకా విది బంగరు బొమ్మకాని
పిడి మొట్టులదాపున వెడలి పురికిఁ

అయ్యో! మోహ మంతకంత కతిశయించుచున్నదే.

ఉ. ఏగతిఁడాయఁజూతు మఱి యీసతి నెట్టులఁ బల్కరింతు నీ
లాగునఁ గుందుచుండగను లాలనఁబుచ్చదు యెట్టులోర్తు నే
యోగడమిందుఁ జేరునొకొ యార్తిని సొక్కుచు నున్నవాఁడ నా
యోగము యెట్టులున్నదొకొ యువ్విని నిల్వగ శక్యమే యిఁకన్

ఈవనిత దేవకాంతయో లేక యీవనదేవతయో కాక దేవభామినీయో యైయుండనోపు. కాకున్న, నీరూపలావణ్యము లెట్లుండును! అయ్యో! మరునిశరములు మనమును గలంక మొనర్చి కుందింపఁ జొచ్చెను.

ఉ. ఓనలినాక్షి! వీక్షణము లోయని యెంచితిఁగాని బాణముల్
మానసమందుఁ జేరి నను మారునివంకను జేరఁజేసె నీ
కానన మంధకారమనఁ గన్నులు కానఁగఁ జాలకుంటి నా
యోనయుఁ గల్గు నీకు హృదయాబ్జము వ్రక్కలుసేయఁబాడియే.

ఓకాంతారత్నమా!

సీ. కనికరంబున నన్నుఁ గావఁగఁ బ్రార్థింతుఁ
దప్పించు మీయార్తిఁ దమ్మికంటి
మదనుని బాణముల్ మాయఁజేసియు నిపుడు
చూపవే నీకృప సుదతి యింపు
అధరామృతాపాన మాశతీరగ నిచ్చి
మాన్పవే తాపంబు మధురవాణి
రతికేళి ననుఁ బుచ్చి రంజిల్లఁ జేసియుఁ
గావవే జీవముల్ కాంత నీవు

గీ. మోము, మోమునఁ జేర్చియు ముద్దుఁగొనవె
కరములనుబట్టి బిగియారఁ గాఁగిలించి
చింతఁదీర్పవె యోయింతి కంతుబాతిఁ
జేర్చి సొక్కించఁదగునె యో చిగురుబోణి.

ర— (ఉత్సాహవృత్తము)

చాన దొంగిలించి మనము | చనగఁ జెల్లునే యిటుల్
మానసజాలఁ గౌఁగిలిచ్చి | మాన్పు నాదు తాపమున్
మనగవశమె మరునిశరము | మానసమును జీల్చఁగాఁ
చనగనగునె తడవదేల | సారసాక్షి బ్రోవుమా.

మో—చాలుఁ జాలిదేటిపల్కు | సరసమానె రాజకున్
స్త్రీలఁగాంచి యొంటినుండఁ | జేరనెంచ భూవరా!
మేలమాడ నొప్పనింక | మీఱఁదొడఁగెఁ జవ్యలున్
ఏల యిట్లు కుంద రాజ | యేగుమయ్య వేగమే.

ర— వెడలి పురికి మనగనగునె | వెలఁది నిన్నుఁ బాసి నీ
తోడుకల్గియున్న నిపుడె | తోయజాక్షి మరలెదన్.

మో—పుడమినాథ! యిటకురాగ | బోటు లెవ్వరుండిరో
వెడగు వీడి వెడలుమింక | విబుధులకును జెల్లునే.

అయ్యో! ఈవనితారత్నము నన్నుఁ దనమాయను జిక్కఁజేసి నేనెంత మోదీనుఁడనై వేడ నిరాకరించుటయేగాక బుద్ధిగఱపుచున్నయది. ఇఁక నేనెట్లు తాళి మనియుండనోపుదును ?

హా! విధాతా! నీసృష్టివైచిత్రిమెంతయు వర్ణనాతీతముకదా. ఈరీతిఁ గాంతలను సృజించి మోహవారధిని ముంపఁజూచు టేటి న్యాయము? ఈబోటి నేమహామహుని కర్పింప నుద్దేశించి యుంటివో కదా! (విచారముతో) ఏ నే నాఁడేల యీపని కీ నారదమునీంద్రునితోఁ గలిసి రాఁగోరితిని? వచ్చితినిబో యీదేవాలయమున నీకాంతాదర్శన మేలయయ్యె? అయినను భగవద్భక్తిని బూజించు నీసుదతి నేలకోరియుంటిని? ఎంతయు సంకటమగుచుండెను. ఇప్పు డీచింతతో నేఁ బురికేగినను

యీవాలుగంటినే యెల్ల వేళలఁ దలఁచుచు మోహపాశానుబద్ధుఁడ తుదకు తద్ధ్యానంబుతోనే జీవముఁ బాయుట నిక్కము.

హా! సుమశరా! నీకు నేమొనర్చిన నపరాధమేమి? నన్నిడు లందఁజేయ నీకు నిదియే సమయమా? నిన్నన నేల? తొల్లి నేమొనర్చి పాపదవానలమునఁ బడిమ్రగ్గుచుండ నీవేమిచేయఁగలవు. నీవఁ నీవొనర్పఁబూనుట తప్పగునా? ఏమైనను నగుఁగాక. ఈ నారీమఁ విడిన నసువులవీడుట సత్యము. ఎట్లైననేమి? ఈమెను బ్రతిమాలి, నే నియ్యకొనఁ జేసెదను. ఒకవేళ నాపై శాపమే యొసంగినందువలన దగ్ధు నౌదు నేకాని యూరకపోనేల? (ప్రకాశముగా) సుదతీరత్నమా! ఈరీ గతినత్యమాని యిడుమలందఁజేయుట తగునా ?

మో—నిన్నెవ్వ రిడుమలందమనిరి?

రు—నీ సోయగము.

మో—పరస్త్రీల వాంఛింప న్యాయమగునా ?

రు—కన్యవుకదా! పరస్త్రీ వెట్లగుదువు?

మో—కన్యలైనను మానసంబున నింకొకని వరించియుండిన.

రు—అట్లుమానస మెట్లు తెలియనగును ?

మో—తెలిసికొనకుండ నేల త్వరపడవలె?

రు—మోహాంధకారున కవి యెట్లు తలపనగును? నీవింతకుము న్నెవ్వ
వరించియుంటివి ?

మో—నాకోర్కె నెఱవేర్పు వానినని యింతకుమున్నే తెల్పియుం
లేదా ?

రు—అట్లైయైన నాయందు దోషారోపణఁజేయుట చెల్లునా ?

మో—ఎందువలనఁ జెల్లకుండును?

రు—ఏనే యుండులకు సంసిద్ధుఁడనై యున్న—

మో—ఉన్న యెడ నేమిలాభము?

రు—మఱేమి యనవలె?

మో—అనినమాటను దప్పకుండవలె.

రు—అట్లే యుండెదను.

మో—తమయక్క ఆ తీరువఱకు కంద ఱేకీర్తి నేయందురు.

రు—అందఱివలె నన్ను నెంచియుంటివా?

మో—ఓహో! అగును! ఇతరులైన బాలునిచే వంచనకల్గునేమో యనియైన లేక తోడివారలలో నవమానము ఘటించునని యైన శంకించెదరు. మీరు రాజులగుటచే నట్టిశంకలుకూడ నక్కఱ లేదు.

రు—(తనలో) ఏమి? ఈమె చమత్కృతి ఎదురుత్తరమీయఁజాలకుంటినే (ప్రకాశముగా) నీకట్టిశంక యున్న నేమిశపథ మొనర్చి మన్న నొనర్చెదను.

మో—ఇప్పుడందుల కొడంబడి సమయమువచ్చెడు వేళ వెనుదీసిన— ఎవ్వరినైన నమ్మవచ్చుఁగాని నృపులనుమాత్రము నమ్మవీలు లేదు.

రు—ఎందువలన?

మో—తొలుత నెన్నియో శపథములొనర్చి, తుదకు స్వాతంత్ర్యులగుటచే నేదియో నెపముఁ గల్పించి యొనర్పకుందురు. ఇదియుగాక రాజకార్యధురంధరులై యొక్కొక్కవేళ నితరములన్నియు మఱతురు.

రు—

సీ. సఖియరో నీవగు సాంగత్యమేకల్గ
నితరవాంఛలఁ గోర నేటులనగును?

మోహనాంగిరో నీకు ॥ ముద్దుమోహనుఁడగని
వేఱువనితఁజూడ ॥ వెఱ్ఱికాదె
పడతిరో నినుఁబట్టు ॥ భాగ్యంబు కలుగగ
నితరభాగ్యములేల ॥ యిలనుబొంద
అతివ నీకౌఁగిట ॥ నలరుచుండఁగనింక
నేలనేరాజ్యంబు ॥ యతివచూడ

గీ. నమ్ముమీ నాదుపలుకుల ॥ నాతిమిన్న
పలుకశక్యంబె నినుఁబాసి ॥ ప్రాణముండ
నీదుకోర్కెల నెఱవేర్చి ॥ నెలఁతయొప్పు
సంతసంబును గూర్చెద ॥ సత్యమిదియు.

మో—(తనలో) ఈతఁడింక నావలను దగుల్కొనెననుట నిక్కువము. ఇఁకఁ జింతఁబుచ్చుట పాడికాదు. అయినను సాంగముగవరకు దిగ్గవిగుట తగదు.

రు—వనితా! ఇంకను సంశయమేల?

మో—

గీ. పొత్తు కలియునందాకను ॥ బురుషులెంతొ
మక్కువఁజూపి పలుకుల ॥ నిక్కమనుచు
జేరగఁజూతు రాపైని ॥ చెలియకోర్కెఁ
గోరికలఁ దీర్పఁజూడరు ॥ కోపమంది.

రు—చాలుఁజాలు. బ్రతిమాలిన కొలఁదిని మోహినీ యొక సంశయమును గల్పించుకొన్న నేయది ప్రత్యుత్తరమీయఁగలను.

(మోహిని అటనుండి పోఁబోవునట్లు నటించును)

రు—(తత్తరముతో నిట్టూర్పుఁబుచ్చుచు) మందగమనా! ప్రత్యుత్తరంబీయక యిటులఁబోవనెల్లునా? కడకుని వెవ్వతెవో తెల్పిపొమ్ము.

మో—(వెనుకకుఁ దిరిగి) రాజా! నా నామము మోహినియందురు. ఇఁక నే నేగనగునా?

రు—పో మ్మెదనన్న నేమనువాఁడ? నీతలిదండ్రు లెవరు?

మో—రసికాగ్రగణ్యా! నను బ్రహ్మ మానసపుత్రిని—

రు—ఇట్లు కన్యవై యెంతకాల ముండ నెంచితివి?

మో—(సిగ్గునభినయించుచు) నాకోర్కె నెఱవేఱునందాఁక.

రు—అన నర్థమేమియో తెలియఁజాలను.

మో—అనఁగా నాయిష్టానుసారము వర్తించు పురుషుఁడు లభించువరకు.

రు—(తనలో) ఈమె యిష్టానుసారము వర్తించు పురుషుని వరించునఁట! ఏమిది? ఏమికోర్కెలను గోరునోకదా! అయిన నేమి, వనిత లెల్ల వేళలఁ దమ సుఖములఁ గోరుచుందురే కాని, వేఱొండేమి వలయునందురు? ఏనందుల కొడంబడిన జేపట్టునని యె కదా, యీమెమాట యందలి యర్థము. (ప్రకాశముగా) ఓసువతీ తిలకమా! ఇఁక దాఁచ నేల? నిన్నందుల కియ్యకొందును. ఎవ్వరినో యడుగ నేల? నన్నే కూడి సకలభోగంబు లనుభవింపుము.

మో—ఈరీతి నెంత తొందరగాఁ బల్కియుంటిరి.

రు—అందఱివలెనే నన్ను నెంచుట న్యాయమా? వినుము. వారథు లన్నియు నొక్కమాఱుగ నింకినను, సూర్యచంద్రులు గతులఁ దప్పిచరించినను, భూమ్యాకాశంబులు తలక్రిందైనను నే నెన్నఁ డనృతమాడఁజాలను.

గీ. రాజ్యసంపద పోయిన రమణి! సకల
భాగ్యభోగంబులను వీడ బడఁగనున్న
ననృతం బెన్నఁ డాడను నమ్ము మిన్న
నీకుమాటను జవదాఁట నెన్న నమ్మ

(అని చేతను జేయివైచును.)

మో—(దరిం జేరి నమస్కరించును.)

రు—(ఆమె చేతినిగ్రహించి) కాంతా! ఇప్పుడుకదా నాకనంతమగు ఆనంద మొదవినది. ఏమి నా భాగ్యము.

సీ. ఇదికదా యానంద । మొదఁ బొల్చి వర్తించు
సమయము యౌను నాకు । సన్నుతాంగి,
చేపట్టుదువా లేక । చింతలఁ బుచ్చెదో
యంచు నెంచితిఁ గద । యతివమిన్న
కనులఁ గాంచినదాది । కాంతరో నినుఁ జేర
నుంకించుట కాని । యొప్పు కలదె ?
పద్మాక్షిరో యిట్లు । బాస యొనర్పఁగఁ
దొలుత నే దెల్పిన । దోసమేమి ?
గీ. కఠినహృదయులు తలఁపఁగఁ । గాంత లెందుఁ
దగునె యీరీతిఁ జరియింపఁ । దరుణి కలఁత
నొందఁ జేయ నే మనువాఁడ । యిందువదన
కోరి సుఖియింప కీరీతి । కోర్కెలేల ?

మో—ముందుగనే పలికివచ్చినఁ జుల్కనఁ జేయుదురుగా? మగవా రెన్నఁడును ముందుగ నమ్మి, మనస్సును జేతనుంచరాదు. ఇప్పుడైననేమి? ఎటులనో, మీ వలను జెప్పుకొంటిరిగాదా ?

రు—కాంతా! మన మిక పట్టణమునకుఁ బోవుదమా?

మో—నాథా! ఇక్కడున్నంతకాలమే కాని, పట్టణంబున కేగిన వెనుక, నేను జ్ఞప్తినుందునా? రాజులకెల్ల వేళల పెద్ద భార్యయనిన, ప్రేమ మెండని వింటిని.

రు—తన్వీ! అట్లెన్నఁటను దలఁపకుము. కొంత కాలమున్న, నన్నియు నీకే బోధపడును.

మో—నాథా! మీ కింతదనుక బిడ్డ లెందఱు కలరు?

ర—సదయహృదయుఁడును, సచ్చరిత్రుఁడును, నిరుపమాన లావణ్య
ముచే నెగడొందువాఁడును, బధులను దనవలె భావించి దయఁ
గాంచువాఁడును, తలిదండ్రుల యాజ్ఞను దాఁటనివాఁడును,
నాటలన్నను బొంకు తెలియఁగని వాఁడునగు నొక్కఁడే పుత్రుఁడు
కలఁడు.

మో—అతని నామము

ర—ధర్మాంగదుఁ డందురు.

మో—ప్రాణేశ్వరా! ఇఁక దడయ నేల? పోవుదము రెండు.

ర—గాయక శిఖామణీ! వచ్చి బాలతపస్విని యిక జూపుదమా?

నా—(తనలో) ఓహో! ఇతఁడీతని వలలోఁ బడుచున్నాఁడు. ఇంతవ
నుండి, ఏని చరితమంతయు మాఱును. వ్రతములన్నియు నొక్క
మూలనుండవలసినదే. ఏకాదశియు సమీపించుచున్నది. ఈ
మోహినిఁగూడి, మదోన్మత్తుఁడై, వ్రతముఁ జేయుచుండునో,
లేక యుండఁగూడదని జయమునుండునో చూతముగాక.
(ప్రకాశముగా) రాజా! ఆజ్ఞకు బద్ధుఁడను. ఈమెను గాంధర్వం
బున గ్రహించితివా?

ర—(ఇంచుక సిగ్గు నభినయించుచు) అగును.

నా—రాజాధిరాజవగు నీకేమికొఱఁతలు కల్గును?

(నిష్క్రమింతురు.)





శ్రీకృష్ణకవిగ్రంథమాల.

మోహినీరుక్మాంగద

ఇది

కె. రామపతి మహాలక్ష్మయ్య.

ప్రథమాంకము.

అంతఃపురము.

[ప్రవేశము:—రుక్మాంగదుఁడు, మోహిని.]

రు—తన్వీ! నిన్నటిరాత్రియందొక కలఁ గనియుంటిని. అప్పటినుండి నామనసు చింతించుచున్నది.

మో—ప్రాణేశ్వరా! కలలు కల్లలగుటకాని నిజములగునా? అందుల కింత భీతినొంద నేల? అదియట్టిదేమి?

రు—నేనొకనాఁడు వేఁటకై కాంతారమృగవ్యాకులంబగు నొకయడవికి మృగయావినోదార్థము పోయియుంటిని. అందు గొన్నిటిని వేటాడి డస్సి యొక నదీప్రవాహముచెంతఁ జేరి విశ్రమించితిని. కొంత వడికి తరుగుల్మాదులచే నిండుకొనియున్న నాయొంటిపాటువి యగ్నిచే దహింపఁబడుచు నన్నుఁ జుట్టుముట్టెను.

మో—పిదప—

రు—తరువాత నేనెట్టులో యతిప్రయత్నముచేసి యాయగ్నినుండి బయటపడి ప్రాణంబులు దక్కఁగా నచ్చోటను దాటింపఁబడితిని. కాని నలువంకల మమ్ముట్టుముట్టెను

మంటల సముదాయమే యగుటచేఁ బ్రాణంబులఱచేతఁ దాల్చి వెలుఁబోవను ద్రోవఁగానక తుద కా పరమేశ్వరుఁడే దిక్కని చేతులుమోడ్చి మ్రొక్కఁదొడఁగితిని. అతని కరుణాకటాక్ష వీక్షణములచే నాయగ్ని చల్లారి యసువులు మేననిల్చెను. అంతటితోఁ దెల్లవారి మెలకువకల్గినది.

మో—ఇం దశుభ మేమికలదు?

ర—కట్టకడకు శుభముకల్గినను నెట్టికష్టము లొదవునో యని భయ మగుచున్నది.

మో—ధీరచిత్తులగు మీరలే యీరీతిఁ గలలకు వెఱచిన నీజమునుగాంచి నంతనే భీతినొందు మగువలఁ జెప్పనేల? నాథా! ఇందుల కేమికాని నిన్నటిదివసమున దాసీ మీతో నేకాంతముగ బ్రస్తా వించు సంగతులేమి?

ర—వింత లేమియు లేవు.

మో—(ఇంచుక క్రోధముతో నటించుచు) అగును. నాతో నేలచెప్పు దురు? పోనిండు. ఇందులకేనా నన్నుఁ బరిణయమాడినది. నేను మొలుతనే చెప్పియుండలేదా? ఇంతకును బూర్వజన్మాంకురం బగు పాపఫల మనుభవింపక తీఱునా?

ర—ఓహో! ఇంతమాత్రమునకే యిన్ని నిష్ఠురోక్తులఁ బలుకవలెనా? నిన్నుఁ జేకొనినదాది యొకక్షణకాలమైన నంతఃపురమును వీడి తినా? మన సచివుం డెన్నిమోహములు రాచకార్యములు పెక్కులున్నవనియు నొక్కమాఱు రమ్మనియుఁ గబురునంపి నను నిన్ను వీడి వెడలితినా?

మో—అయిన నిన్నటివర్తమాన మేమి?

ర—ఒకమ్లేచ్ఛవిరోధి యత్యవసరమగు కార్యముండుటచేఁ బవటివేళ నైనఁ వచ్చిపొమ్మని కబురు. అహో! నీమోహపాశమునఁ జిక్కి

యిట్లు పేర్కొఁ జేసితి నేకాని యాకాంతవుబోలిన పతివ్రతాశిరో
మణు లెందైనఁగలరా?

సీ. ఏక్షణంబున నన్ను ॥ వీక్షింపకుండెనో
సకలంబువీడెను ॥ సన్నుతాంగి
పరినంతనె జేరి ॥ చెలువొప్ప నక్కమా
విధమునఁ జరియించు ॥ విరియఁబోణి
పరులు దూషించిన ॥ భావించకుండెడి
సకలసద్గుణరాసి ॥ సదయహృదయ
పతిమాట కెన్నఁడు ॥ బదులుచెప్పనియట్టి
పతివ్రతామణియైన ॥ భామినియును.

గీ. అట్టిజవరాలి విడిచితి ॥ నఘముకాదె
మోహవారధి నేమున్గి ॥ ముద్దుమోముఁ
గాంచనైతిని యిన్నాళ్లు ॥ కడకు సొక్క
మాఱుమాడను యెటులోర్తు ॥ మానవతియు.

మో—(తనలో) ఈరాజేంద్రునిఁ బరీక్షింపఁదగు కాలముసుముదున్నది. అంతకుమున్నుగ నీతని పట్టుమహిషిని నరసెదఁగాక. (ప్రకాశముగా) రాజా! నాకొక కోర్కెగలదు. దానిని దీర్చెద నంటిరేని తెల్పెదను. కాకున్న మాటవెల్లడి యెందులకు?

రు—నీకోరిక యేది నెఱవేర్పుటలేదు?

మో—అట్లైనఁ దెలుపమందురా? వినినపిదప వెనుకకుఁదీయుదురేమో.

రు—అట్టి యసత్యవాడిని గాను.

మో—మీప్రియపత్నిచే నొకమాఱు నూడిగములఁ జేయించుకొన నిచ్చకలిగె.

రు—అయ్యో! యిదేటి కోరిక? ఏమైనను జేయకున్న నాయందు దోషమారోపింపఁదగునుగాని పరులచేఁ జేయింపఁగలనని

నే నెట్లు వక్కాణింపనగును. అదెందును నీవంటిది కాదా? నిన్నా మె కుపచారములు చేయుచున్న నెడంబడునదా? కాన, దీనిని విడుము. మఱియెట్టిదాని నైనం దీర్చెదను.

మా——ఇంత చిన్న కోరికనే దీర్పనుండెడి వారిక దేనిని దీర్పంగలరు. ఆమె పరమపతివ్రతా శిరోమణి యనికదా యింతకుమున్న నెక్కి వక్కాణించి యుంటిరి. అట్టిదైన మీమాటను జవదాటునా? అట్లానర్చుట మీకే యయుక్తమని యనవరాదా? ఆమె పై నేరారోపణం జేయు టెందులకు?

రు——అయిన నిప్పటికే పిలిపింతును. ఎవ్వరచ్చట?

[ప్రవేశము:——దాసి]

దాసి——ఆర్యా! ఏమి సెలవు?

రు——నీవుపోయి దేవి నొకమాటు రమ్మని, నామాజ్ఞ నెఱుంగం జేయుము.

(దాసి నిష్క్రమించును.)

రు——(తనలో) ఈదేవినామాటను వినినంతనే యెట్టినీచకార్యములకైన నొడిగట్టును. అయ్యో! ఎట్టి ర్తన మాచరింపుమని నుడువు వాడను. అందులకు మది నొంతగం గుందునోకదా. ఇంతకును యీమాయాలోకంబున మోహమును విడిచిన, శత్రుడింకొకటి కన్పట్టదుగదా. తొలుత నీవెయుండుందును మక్కువతో నన్నుం గౌనరాడ కుంకుమని శపథ మొనర్చి యుంటిని. అందుల కుండమ్మిచినా సత్యవాగ్భ్రష్టు బాయుటయే కాక పాపపంకమున బడి మగ్గవలసిన వాడనౌదును. అదైవ మీరీతిం దోలిం జేసిన నఘ మనుభవింప నునుటను వ్రాసియుండెను గాంబోలును. ఎన్నిబంధములనైనం బొందనగునుగాని, యసత్యమునకు మాత్రము జేరం జేరనీయరాదు.

[ప్రవేశము:—సంధ్యావళీదేవి]

సం—నాథా! నమస్కారము (అని పాదములంబడిన లేవఁగూడదు.)

రు—(విచారముతో నేమియుఁ బలుకక యూరకుండును.)

సం—ప్రాణేశ్వరా! ఇట్లు పలుకకుండుటకు నేనొనర్చిన పాపమేమి?

రు—తలోదరీ! నీయెడ నెన్నఁడైనఁ దప్పులుకలవా?

సం—అయిన నేనంతయు ధన్యురాలను. నాకుఁ గలుగనున్న శ్రేయఃకరం బేమి? నాథా!

రు—ఆ సంగతి చెప్పుటకు నోరాడకున్నది.

సం—అట్లు శంకనొందనేల? ఆకార్యమెట్టిదైనఁ దప్పక మీ యాజ్ఞను వర్తినై చరించెదను.

సీ. తెలుపు డోనాథ! వేగమే తెల్లముగను
శిరమునను దాల్చి యొనరింతు సేవఁజేసి
మెప్పునొందుటకన్నను మేలుకలదె?
చెప్పుచున్నను నాయాన సిద్ధమిదియు.

రు—ప్రాణేశ్వరీ! ఏమి నీభక్తి వినయములు? మోహాంధకారంబున మున్ని యీవనితను జేపట్టితిని.

సం—అందుఁ దప్పేమి?

రు—ఇప్పుడామె యొకకోర్కెఁగోరినది. అది తీర్పకున్న నసత్యవాదినైన వాఁడనగుదును.

సం—ఏల తప్పవలెను?

రు—నీ కావిషయ మెఱిఁగింప నోరాడకున్నది.

సం—ఇట్టిచింతల నెన్నఁడును మనమున నుంచకుఁడు. నాయెడ ననురక్తులై సత్వరంబునఁ దెలుపఁగోరెదను.

రు—ఈ వీమెకుఁ గావలసిన శుభచారమ్ము లొనర్చునట్టు.

సం—మోహినీ! నీవు నన్ను భక్తితో దర్శన చేయుచున్నావు (మోహినిని చెంత కేగి) అమ్మా! నీవెవరవు?

మో—(తనలో) ఆహా! ఏమి! నాకు స్వప్నము. ఈ సాధ్వీమతల్లి శ్రీరీతిగ బతుకు నీయనున్నదో? అయినను ధ్యానార్థ జనదాటును సాధనమగునా. ఏమైన నా పనిని మేల్కొనిచె భారము.

ధ—ఏనాకరాను సద్భాగ్యము ననసేగి యిప్పుడే తిరిగివచ్చెదను.

(నిష్క్రమించును.)

మో—(ప్రకాశముగా) ఇటువచ్చి కాళ్ళు నొక్కసాగి పట్టుము.

సం—(ఇంచుకయు సంకోచించక కాళ్ళను బట్టనొలవిండును.)

మో—(కొంతవడి కూరకుండి) ఏమీ! యింతకాలము రాజును పెట్టి భార్యనగా యుండి యౌవ్వనము ఇట్టు నన్నే తిత్తినో నెప్పించి, యిటు రాజపత్ని వ్రతమునకు సాంగముగ పెంపర్చ వలెనని నీయుద్దేశ్యము. అట్లు వనికిరాదు గట్టిగ బట్టుము.

సం—అమ్మా! యిట్టు నిష్ఠురోక్తులు బల్కుచున్నావేల? ఇంతవరకే నిత్య పనులయందే లేక యుండక పోయినచో, సరిగ జేయుట జాలకుంటిని. రేపటినుండి దినదినము నీరీతి సువర్ణ్యిన నలవాటుగను.

మో—చేతుగ నీవుకోని, నాకాలును నీకిరకవు.

సం—మంచిది (అనిపోయు సచ్చిలోదకమును గొనివచ్చి యిచ్చును.)

మో—(నిల్వచి దాగ్రిపుచున్నట్లు జగిచి) నిప్పులతో యుడ్డుగయున్నవేమీ. కాళ్ళను గనుకొను వేడివడవేరికి నిచ్చు చెప్పుచున వలెి యాడ్డా?

సం—అమ్మా! ఇప్పుడునుండి నీకుకోనివచ్చితిని. నూరలు చెప్పెద నీకు తెచ్చును.

మో—ఏహా! నీకుఁ బని చెప్పుట నాదే తప్పు కాని, సన్ననవలసిన పనియేమి? లోపలకేగి తేనేలేవా?

సం—అమ్మా! క్షమింపుము

మో—(విసుగుకలత్తో) త్వరితంబుగఁ దెమ్ము.

(సంధ్యావళీ దేవి నిష్క్రమించును.)

[ప్రవేశము:—రుక్మాంగదుఁడు]

మో—ఇంత త్వరితముగఁ దిరిగివచ్చితిరేమి?

రు—నిన్ను విడిచియుండలేక—దేవి యెటనుండెను?

మో—నీటికొఱకుఁబోయి రెండు ఘడియలైనది. ఇంకను రాలేదు.

[సంధ్యావళీ దేవి నీటితోఁ బ్రవేశించును.]

రు—(తనలో) అయ్యో! పట్టపుదేవియయ్యు, నీసద్గుణి పతిభక్తి వెల్లడించుచుఁ దాసీవనిత కుపచారములఁ జేయవలసి వచ్చెను. హా! హాతవిధీ! అనాఁ డేనా యటవి కేఁగఁబోవలె, పోతినిబో యీమోహిని నాకన్నుల కేలఁ గన్పట్టె? కన్పట్టెఁబో, యేల మదాంధుఁడనై యీపెను జేపట్టి, నాపె యిచ్చవచ్చినట్లు వర్తించెదనని శపథమూనితిని? ఇదంతయు నాపరమేశ్వరుని మాయయే కదా!

మో—ఇంత తొందరగ వచ్చితి వేల?

సం—నిర్మలోదకమునకై నూతికేగి గొనివచ్చుటచే నించుక యాలస్యమైనది

మో—(తనలో) ఆహా! ఏమి యీపాతివ్రత్యము. మహాలోకవనితయైన, భర్తను దనకు వశపఱచుకొనక, నాచే నిట్టియూడిగములఁ జేయించుకొనుచుండునా? ఇఁక ముందు కర్తవ్యమేమి? (ఆలోచన నభినయించి) దేవీ! నీవేగుము. పలుయునెపఁ గ్గబురునే యుండున్ వెంటనే రావలయును సుమ్మా.

సం—అమ్మా! అల్లదె వచ్చెదను.

(నిష్క్రమించును.)

మో—నాథా! మీరట్లు దూరమున నుంటిరేమి?

రు—(దరిఁజేరి) ప్రాణేశ్వరీ! మోహ మెంతటి ధీమంతులనైనను, నొక క్షణమున దైన్యులుగ మార్చునుగదా. అదియే సర్వవిధముల సౌఖ్యము; ఆనందము; తుదకు నరకహేతుకరము.

మో—నరకహేతువగునా? అట్లైన సంసారులై యుండనేల?

(దప్పుధ్వని వినిపించ మాటలుమాని వినును)

రు—ఓహో! ఏనెంత యున్మత్తుఁడనై యుంటిని. (అని పోఁబోవును.)

మో—(పైనున్న చేలమును బట్టుకొని) నాథా! ఏమిది? యున్మత్తునివలె నేమియుఁ బలుకక పోవుచుంటిరి?

రు—(మాటాడక పోఁబోవును.)

మో—ఏమియో తెలుపక మీలో మీరు కుందుచుండనేల?

రు—ఏమని తెల్పుదును! నిరత మేమహాపురుషుని బూజించినఁగాని, భుజింపకుందునో, స్మరింపకుందునో, యింతయేల, ప్రతికార్యమును జేయఁబూనకుందునో, యట్టిపరమేశు నినమును మదోన్మత్తతచే మఱచియుంటిని. పాపమునకుఁ దావానంగువాఁడనైతిని. దేవాదిదేవా!

గీ. తనయు నందునఁగల్గిన । తప్పులన్ని
సైచి రక్షింపు మో దేవ । సకలమీవె
కావె? వరదాతవు, దాసుఁడ । కరుణఁజూడు
పరమపూరుష! నిన్ను నే । భక్తిఁదలఁతు

పరమేశ్వరా! నాతప్పులను మన్నించి రక్షింపుము.

మో—అట్లైనఁ దడవేల సేయవలె? వెంటనే చనుము.

రు—గుణముల వర్ణించితినే కాని, పోవుదునని చెప్పితినా?

వి—హరిశ్చంద్రా! అటులనే శాస్త్రోక్తముగ నిచ్చితివి. కాని యిప్పుడే తొందరయేల?

హ—దక్షిణ రాలేదా? ఏనాటికో కాలమునుండి, నీకొరకై వ్రతము పట్టి భక్తియుక్తముగ నియమించితిని. ఆ దినదినమున దక్షిణకొరకు నేను మొదలు మొదటినుండియు కీర్తించుచు చేరగోరుదును.

వి—హా హా! నిన్నిప్పుడు పిలిచి, కొలుకు యమదూతమును నిలువ నోపను. అత్తెంత మాత్ర దినము లెట్లు గడుపగలవు?

హ—తపస్వీ! నీ వేమియాజ్ఞాపించినను చేయగలవాడను గాని, యిప్పటి నాకు మాత్రము మానగలను.

వి—నామాటని వినవా? నా యుద్దేశ మెరింగితివా? నీమైనను నిమ్ముగా నీ సమయము నెడనోపను.

హ—మహా మునీశ్వరులకేమి తెలియును. మీ యిట్టి నిష్కారణపు సంతాపముచేసిన జేయగలను?

వి—తపస్వికులకేమి? నెలకు రెండేకాదశులు వచ్చుచుండును గదా! ఇంకెందుకు నాలుగు నెలలు.

హ—మునుముందిక వ్రతభంగము గాదా?

వి—అయిన నేమందువు?

హ—పోయివచ్చెదను.

వి—వలదు వలదు.

హ—ఏమందువు?

వి—తొలుత నన్ను చేరదునా? సత్యవ్రతముకలదని నుడివియుంటివిరా, ఇదియునుగాక, సత్యవ్రతముకంటె నిది యెక్కుడగునా? నేనెట్లు చెప్పిన నట్లునడచెదనని వాగ్దానమొనర్చి యుండలేదా? కాని వెళ్ళుటకు వీలులేదు. సత్యవ్రతమునే పట్టుకొని నిలచి నటుల నేని

చేయఁగలను ? మీవంటిరాజులే నీతిఁదప్పిన నిఁక పామరుల మాటఁజెప్పనేల ?

రు—(ఇంచుక దీనవదనంబున) సఖీ! నా మొఱాలించి యీపాటు నా యందనురక్తవై నన్నుఁ బ్రోవుము.

మో—పలుమాటలేల ? మీఱిమండి పోఁ జనను.

రు—అమూల్యాభరణములఁగాని, యుపభోగాలంకృతులఁగాని కోరదగునే కాని, యిదియా వనితలుకోరు కోరికలు. ఇంతదనుక నీమాటనుమీఱి వర్తించితి నా? నాదేవిచే సాష్టాంగముఁగూడ జేయించితినే. అట్టితఱి నన్నీ యంశంబునమాత్రము విడువవా?

మో—నాథా! నను మఱుబారికివదలి పోఁజెల్లునా ?

రు—వనితా! తిరుగ నాల్గవదినమున నొక్క యరనిముసమును, జాగొనర్పక వచ్చెదనని నుడువుచుండుటలేదా ?

మో—నాకు వలయుఁ గోర్కెలనీయక, వేఱొం డిన్ని యొసంగిన నెందులకు ? ఇంత కష్టమేల ? ఆనాఁడుమీరు శపథమొనరించి యుండలేదని యొక్కపల్కు పల్కిన నింతటిమాడియు నేమియు గోరను. మీ రింతకయు శ్రమనొంద నగత్యములేదు. పోనీ! అట్లేల చేయరాదు ?

రు—ఆహా! ఎట్టి వైపరీత్యమగు కాలము ప్రాప్తించెను. ప్రేమాతిరేకంబున, గైకొన్న భార్యయే యీరీతి శత్రువై వర్తింప నేమి తెలుపన్న ? అయిన నింకొకమాటు బ్రతిమాలిచూచెదను. కాంతా! నాయందు దయయుంచి యిదిగాక వేఱొండుకోరికను గోరుము. అదెంతటి కష్టనిష్ఠురమైనను తప్పక నాచరించెదను.

మో—(తనలో) సమయము దొరకినది. ఈమాట యెన్నఁడీతని నోటి నుండి వెలువడునోయని, తహతహ పడుచు వేచియుంటిని. దైవానుగ్రహమువలన నదియుఁ దీఱెను. (ప్రకాశముగా) ఇత

రము లేవిధమైనఁ గోరినమాత్రమున నెఱవేర్చవలెనని పట్టినన్ను వచ్చును. ఇది యింతయైనదికదా.

రు—(ఇంచుక యానందమున) తరుణీ! అట్లుకాదు. ఇదిగాక వేఱొం డెద్దియైన నాపరమేశ్వరుని సాక్షిగఁ దప్పక యాచరించెదను.

మో—సత్యముగనా?

రు—ముమ్మాటికిని సత్యము.

మో—మాట జాఱిన వెనుక నాలోచించిన నిష్ప్రయోజనముసుమా!

రు—అవన్నియు నీకేల? నీకోర్కెను దప్పక నెఱవేర్చెదను. ఇఁకేటికి సంశయము.

మో—సరియే! మీమాట కెనుకాడిన ముప్పుకదా. ఏమైనను దప్పదు. మీ కొమరుని శిరమును నుఱుమాడి నాకొసఁగుడు.

రు—హా శివా! (అని మూర్ఛనొందును.)

మోహి—ఓహో! ఈతఁడు మూర్ఛను మునింగెనే. అయినను నాపనిఁ గొనసాగించుకొనక తప్పునా?

(సేదదీర్చి రాజు లేచి విచారముతో.)

హా! పుత్రా! నీకెట్టి యిక్కట్టులు ప్రాప్తించెనురా తండ్రీ! తనయా! ఎన్నడును విలాసమునకైన నెపుడు నుత్తరమీయని, సద్గుణ చారిత్రుఁడవే? తలిదండ్రులే దైవములనియెంచి, నిరంతరము వారిని భక్తితోఁగొల్చెడి పరమభాగవతోత్తముఁడవే. హాయనా! నేఁడు నాచేతులతోనే, యెట్టి యపరాధమును లేకయే నిన్ను నశింపఁ జేయవలసి వచ్చెనా? ధర్మాంగదా! నిన్నుఁగొనియాడని వారెవరును లేరుకదా. ఇఁక జనకా యని ముద్దులొల్కు పల్కులఁ బల్కుచు దరిఁజేరి, యూరువులపై నెక్కువారెవ్వరు? ఇంతటితో నీయన్న నాఋణము తీఱెనా?

(మోహినిఁ గాంచి) ఓసీ! పాపీ! నీముఖముఁజూచిన మహాపాతకములంటునుగదా. నీవు నాపాలిటి బ్రహ్మరాక్షసివి కాని భార్యవు కావు. లేకున్న నాపుత్రుఁడు నీపుత్రుఁడు కాఁడా? సవతితల్లివైననిన్నుఁ దనతల్లికంటె నెక్కుఁడాదరముతోఁ గాంచుచుండుటలేదా? వాని పాలిటి మృత్యుదేవతవై యవతరించితివా? ఈ నాదారుణారణ్యంబుల నుండి ఘాతుకమృగముల భక్షింపవలసినదానవు కాని యిట్టియంతఃపురములఁ జేరి సుఖమందవలసినదానవు కావు. నీమూలమున నావంశమంతయు నేటితో నిర్మూలమందునుగదా. నాపుత్రుని మరణముఁ గాంచిన నేనును నాదేవియు నెట్లు మనియుండఁజాలుదుము. ఇఁక వానిభార్యమాట వేఱుగఁ జెప్పనేల?

హా! దైవమా! కలనైన నొరుల కపకారమొనరించి యెఱుంగనివాఁడనుకదా. అట్టినాకిట్టిపాట్లు నేలకల్పించితివో తెలియకుండెను. భక్తుల నెందఱిని గావలేదు, కష్టములఁ బెట్ట నే నేకన్పడితినా?


సీ. దేవాదిదేవ! నా । దిక్కెవ్వరగుదురు
నీపాదములె నమ్మి । నెగడుచుంటి
పరమేశ! భక్తుల । పాలిటిదైవంబు
నీవెకా కిఁక లేరు । నీరజాక్ష!
ఎవ్వేళ నిన్మది । నినకులతిలకమా!
యని వేడుకొంటిని । యతులభక్తి
కాచెదో లేకుండఁ । గాంచుచునుందువో
దీనరక్షక! బ్రోవు । దీనుఁడనుచు
గీ. ఎట్టిపాపంబు నెఱుఁగని । యట్టిపుత్రుఁ
జేతులారంగ నేరీతిఁ । జెల్లునయ్యొ
కావు కావు మంచును వేఁడఁ । గరినిగాచి
రక్షణంబిచ్చి బ్రోచవే । రాఘవేంద్ర!

ఇఁక నాదేవీయంతఃపురమును జేరెదను. ఈపాటికి నికఁ గినుకనైనఁ గాంచరాదు. (అని పోవ బయలు వెడలును)

మో—రాజా! నాకేమియుఁ బ్రత్యుత్తర మీయక యేగుచుంటివి. నీపుత్రు నెచ్చోటనైన సదాచి చంపెదనను వేసా? నామాటనే వధించవలెనుసుమా.

(ఇరువురు నిష్క్రమింతురు.)

తెర పడును.





శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.

పంచమాంకము.

సంధ్యావళీదేవి యంతఃపురము.

[సంధ్యావళి సఖులతోఁ గూర్చుండియుండును.]

సం—(చెలికత్తెనోకతెనుగాంచి) చెలీ! ఈనాఁ డేలకో నాసవ్య నేత్రమదరుచున్నయది. ఏమియాపదలు మూడనుండెనోకదా.

చె—దేవీ! కలనైన మీరలుకాని రాజేంద్రుఁడు కాని పరుల కెగ్గొనరింప నెంచనివారైయుండ మీకాపద లెట్లుదాపునఁజేర నేర్చును?

సం—అట్లనఁ జెల్లదు. ఏమంటివేని యీజన్మమున నట్టిపుణ్యవ్రతముల సల్పుచున్నను నెంతగ భగవత్పాదారవింద సేవ జేసినను తొల్లి యొనర్చిన పాపపుణ్యఫలంబులననుభవింపక చెల్లునా? అందుచే నేడేమో యుపద్రవము సంభవిల్లనున్నదని భయవ్యాకుల హృదయనగుచుంటిని.

చె—అమ్మా! ఇంతవఱకట్టి యశుభసూచకంబు లెవ్వియును గన్పట్టుటలేదు. కాని మోహినీనామమునఁ బరఁగు నాముక్కిడి రక్కసి యిందుఁజేరి రాజును దనవలను వైచికొని యొక్కయెడ

నీయున్నయెడ సంతోషంబును పొందుచుండఁ జేయుచుంటివి. రాజాధిరాజునకుఁ బట్టపుదేవివై యక్కడను నెక్కుటంబగు సేవకులచే నూడిగములఁ జేయించుకొనునీవు నాచే నూడిగములఁ జేయించుకొనుచుంటివా?

సం — అందులకు నాకించుకయు విచారము కల్గుటలేదు. ఏలయన నా నాథునకు సంతసముం గలుగు సత్కార్యములను చేయుట నాకు ముఖ్యధర్మముకదా.

సీ. పతియె దైవము గాదె । పతివ్రతలకెల్ల
పతిసేవ నాతని । సంతసంబె
సకలసౌభాగ్యముల్ । సుఖభూతిని జూడ
సమకూర్చుచుండెడి పతి । సగుణు పలుకు
ప్రాణనాయకుఁడుల । భక్తిఁ బ్రోత్సహించు
తనసతి ఫలమేమి । కాళ్ళఁగడుగు
మగనిబట్టియుఁ గని । మనసులు ముదమునఁ గొనుకన్న
కాకున్న సత్ఫలంబు । గాంతబ్రదుకు

గీ. వ్రతములు నుపవాసవ్రతములు । వలదు వలదు
పతినిగొలువక యున్నను । ఫలముసున్న
కాన నాతని యిష్టంబుఁ । గనియు నేను
కూడదనకను జేసితిఁ । గోర్కెలనఁగ

చె — నీయట్టి పతివ్రతాశిరోమణులకే యుపాయములు స్ఫురించిన నింకితరులమాటఁ జెప్పనేల?

సం — ఇంతకును యోగమెట్లున్నదో యూరకేని జరుగుదము. ఏనిక మాఱు మోహినియొద్దకుఁ బోయివచ్చెదను.

చె — ఎందులకు?

సం — ఆమె రమ్మని యాజ్ఞాపించినది.

చె—అయ్యో! ఎట్టిచేటుకాలము సంభవించెనో?

గీ. ఎంత చెప్పిన వినదాయె యింతి గొల్ల
సకలసౌభాగ్యవతియైన జననిమన్న
నట్టనడుమను విడనాడి నగరిచేరె
[illegible] సేయగ నేమి నేను.

[ప్రవేశము దాసి.]

దా—అమ్మా! రుక్మాంగదమహారాజుగారు దయచేయుచున్నారు.

సం—రాజుగారే వచ్చుచున్నారా? [illegible] మనసులోన నాందోళన ముంకురింపదొడగెను.

చె—అమ్మా! నేను పోయి వచ్చెదను.

సం—మంచిది.

(చెలికత్తెయు దాసియు నిష్క్రమించుదురు)

[ప్రవేశము:—విచారవదనముతో రుక్మాంగదుడు]

సం—(ఎదురేగి) నాథా! వందనము (అని పాదములపైబడి కౌగిలించును.)

రు—(పలుకక యూరకుండును).

సం—(ఆతురతతో) ప్రాణేశ్వరా! పలుకకుంటి వేల? నాథా! ఎన్నడును [illegible] విచారము నేయు, [illegible] చేరి [illegible] తెల్పి [illegible] చెప్పుడు.

గీ. కలతనెన్నడు నెఱుంగని [illegible]
[illegible]
[illegible]
[illegible] వచ్చెనో.

రు—కాంతా! [illegible] నట్టిదోషము కలదా?

సం—అట్లైన నాతియు ధర్మ్యకాలము మది కలంకన నిల్పదయ్యెను.

రు—(విచారముతో) హా! జగదీశ్వరా! ఏమని చెప్పుదును? కష్టము లొకటి వెంబడి నొకటిగఁ జుట్టుకొనుచుండుటచే నా ప్రాణములు గూడ పోవుటకుఁ బాయుచున్నవి.

సం—పాపము శమించును గాక! (విచారముతో) నాథా! అట్టి యిక్కట్టు లేమి సంభవించెను ?

రు—సీ. ఏనాఁడు మోహిని ! నింటఁ జేర్చితో నాఁటి
నుండియుఁ గనుమాసి యుండెనయ్యొ
ఏవేళ నాయింతి నేఁబట్టి యుంటినో
యానాఁడె దౌర్భాగ్య మమరె నాకు
ఏసమయంబున నింపుగల్గు మోహా
వార్ధి మునిఁగితో వసితఁ గూడ
నష్టమే యుంటుంగ నై యుండఁ జేసె
నేమనుందు జింతల నింతి నేఁడు
గీ. కటకట ! శివా ! భరియింపఁగ గల్గునొక్కొ
మోహినీకామ సదిశెంది మోహపుష్టి
చింతలం డొంగఁ జేసి ఈఁ జెలఁగుచున్న
రక్కసి యనఁగఁ జెల్లుఁ గదనాఁడె నిజము.

మంటనుగాంచి పుష్పమని యెంచి, యంటఁబడి మగ్గుపురుగు చందంబున, మోహాంధకారుఁడనై, గుణదోషములు మఱచి మొదలు తెలియక యవిచారితుఁడనై యనంతముగు నిక్కట్టు లందవలసిన నడ్డమదనై తిని. ప్రొంబలి నాచరించు వేళ నేమియుఁ దోఁపకుండెడి తత్ఫలము ననుభవించు వేళఁ గాఁగలదు.

సం—ఇప్పుడు దాపంగూడిన యుపద్రవము లేమి?

రు—ఏమని తెల్పువాఁడ. ఎట్టిదుఃఖరాధ మెఱుంగని, నిన్నుఁ జూడఁ జింత లు నెట్లుపుట్టునగుదు?

సం—కష్టసమయములందే ధైర్య మూనవలెను నాథా! మహాకష్టాంగినైయుండ సాహసభాగము పోకువరాత్రి మొగసంగఁ గూడ దా? ధైర్యశాలురని ప్రసిద్ధిఁజెందిన మీరలే యిట్లు చింతాంబు ధిని మునుంగ, నింక నబలలను మీపాట్లు తాళినోపుదుము? ఆపద లెల్ల వేళలఁ గాపురముండునా? పదునైదు దినములు చీకటి, పదునైదుదినములు వెన్నెలయును గూటను మఱచితిరా?

రు—తన్వీ! ఏనాఁడు నిను వీడి మారకాసి దరిఁ జేరితినో, యానాఁడే యిహలోకమంతయు శూన్యమై కన్పట్టెను. ఇంతదనుక నేకాదశీవ్రతము పూర్ణమగునని మనోరథముల నొనర్పవాఁడఁగ.

సం—అయ్యో! ఇది యేటికోరిక. పుణ్యకార్యము లాచరింపఁ బుద్ధి, కొల్పఁదగునే కాని, మానుమని బోధింపఁ జేతుల? అందువలననే కాఁబోలును తామిట్లు చింతాక్రాంతులై యుంటిరి.

రు—అదియును గాదు.

సం—ఏమి? ఇంకను దేనికోరెదు?

రు—(తనలో) అయ్యో! ఎట్టివార్త నీమె కెఱుఁగఁ జేయువాఁడ? నాయీపలుకే కాని దుర్భాషలవిని మనమున నొచ్చఁగఁ గుందు నోకదా. హా! పరమేశ్వరా! ఏల నన్నియిల జన్మింపఁ జేసితివి? తలఁచినంతనే హృదయము పగ్గిలుగు నీమాట నానోటితో నేరీతి నుడువఁగలను? ఏనెట్టి మహాపాతక మాచరించి యుంటి నోకదా! కన్నపుత్రునిఁ జేతులార ఖండింపవలసిన పాతకుం డనై, యింక నేరీతి నల్వురిలోను తలయెత్తి తిరుగఁజాలుదును. ధర్మపరాధీనా! ఏటైన నాదోషఁ గద్దుగాక లుగకుండెనా?

గీ. కన్నపుత్త్రుని మరణమును గనులఁగాంచి
చూచుటకె యొప్పకుండెడి మనసు నేఁడు
చేతులారంగ దనయునిఁ జేర్ప విధిని
యెట్టులోర్చునోకద నాథ యేమొప్పకాదె.

సీ. నవమాసములు మోసి యావనిఁ బుట్టఁగఁ జూచి
మితిలేనిమక్కువ మెలఁగుచుంటి
సద్గుణవంతుఁడు సచ్చరిత్రుఁడు నై
యలరారుచుండెను యధికభక్తి
తల్లిదండ్రులపూజఁ దగఁ జేసి నిరతము
దినదినంబును దేలుచుండె
శత్రువర్గములైన మిత్రవర్గములందు
దరిఁ జేర్చి ప్రేమతోఁ దరలుచుండె
గీ. అట్టి పుత్త్రునిమరణంబు నక్కటకట
గనులఁగాంచిన నేరీతిఁ గదలకుండఁ
గరముల్ బాసిపోవంగఁ జేయుకల్గఁ
బాపమేమియో? యేరీతి బ్రతుకగలము?

అయ్యో! తండ్రీ! అమ్మా! అమ్మా! యని నోరారఁ బిల్చుచు సంతసమును గొల్పువారింకెవ్వరు? లేక లేక నినుఁగని, యత్యాశతో వరలుచుండ, నేఁటికి నిష్కారణముగ మృత్యువుచేతఁ జేరుచుండఁ గనులఁ గాంచి కఠినహృదయులమై, యెట్లు చరింపఁ గలముర నాయనా! నాయీశోకపు ఘోరమ్ము నెట్లు భరింపఁ జాలుదును?

సీ. కొంపలంటిన తీరి చేర్చి నాపటఁ బేర
యాహార మిడుమంచు నడుగు నెవరు?
బడికి వేళకుఁ బోయి పదపడి నేర్చిన
విద్యలెల్లను విని పించు నెవరు?

ముద్దుపల్కులనంతో । మోహమొప్పుచు నున్న
చిరతరంబుఁ జరిఁజేరి । నగడు నెవఁడొ?
నగుమోముఁ జూపుచు । నర్మిలి యమ్మరో
యనుచు నోరారఁగ । నఱచు నెవఁడొ?
గీ. అన్నిసుఖములు కడతేర । నయ్యో నేఁడు
మెట్టులోర్తును బుత్రునిఁ । బట్టిచంప
సుతునిగోల్పోయి చరియించు । సుదతి యవనిఁ
దాళి యేరీతి బ్రతుకును । ధరణినింక.

(మోహిని నుద్దేశించి) ఓసీ! నాకుమారుఁడు నీ కెట్టియపకరించి యుండెను. కులనాశన మొనరింప నిచ్చోట కేగుదెంచితివా?

గీ. ఊడిగములఁ జేయుచునుగ । నోర్పుకల్గి
దాసివగిదినిఁ జేసితిఁ । దాల్మిలేక
నిందలనొనర్చి దూషింప । నీచమనక
మగనిమెప్పింపఁ గనుమూసి । మసలుచుంటి.

ఇట్టిపాట్లెన్నియైనను, విచారమించుకయు లేక, సంతసమున నొనర్ప జాలితిని. కాని, యిదేటికోరిక. పాపపుణ్యంబుల రెంటికిని వివక్షతయే తెలియఁజాలని బుడుతఁడు, ఆతని మరణింపఁజేయుట కెట్లుమనస్సు తాళెను? నీవును మగువవెకావా? కనికరము లేదా? నీవతిభక్తి నిష్ఠలతో నావనమునఁ బూజలొనర్చియుంటివని వినియుంటిని. ఆపూజలన్నియు, నిట్లు నపరాధుల నోటవైచుటకా?

హా! కుమారా! నేటితో మనకు సంబంధము తీరిపోయెనా? పుత్రా! ఇంటికి వేళకు రాకున్నంతనే, లొట్టుపాటొందుచుండు మమ్ము నిరతము విడువకుండ నీతోడుపాటున కెట్లునైతుమురా తండ్రీ!

[ప్రవేశము — మోహిని.]

మో — (తనలో) అయ్యో! ఏ నిరుపమును దుఃఖాంబుధిని మునింగి దరిఁ గానకున్నవారలు. ఏ నెట్టి కఠినాత్మురాలనై యీనవరాఘులగు వీరలఁ బడరాని పాట్లనుభవింపఁ జేయవలసివచ్చెను? ఈమాత్రమైనను జయము చేకూరునని యెడిమాన లేకున్నది. అయినను ధాతాజ్ఞ ననుసరింపక తీరదుకదా. ఒకవేళఁ గుమారునిగూడఁ జంపసిద్ధపడిన నా యాసలన్నియు వ్యర్థమేకదా.

గీ. దేవిచే నూడిగములను । భావ్యమగునె
దలఁచి చేయించె నీరాజు । తలఁచునో కొ—
పుత్త్రు మడియింపఁ గాకను । భూరియశము
పోవ, లేదనునో చూతుఁ । బుణ్యమేగ.

ఇంతవఱ నీతఁడు ధైర్యమూని సాహసములఁ జేసి సిద్ధమైన శాశ్వత కీర్తికాని బడయుట నిక్కము. ఒకవేళ నిప్పుడీ దేవి నాయందుఁ జేరి దుఃఖించిన నెట్లు కాఠిన్యమూనఁగలఁడు? అయిన నేమిజరుగునో చూచెద నుగాక. (ప్రకాశముగా) రాజా! ఇంకఁ జేసినంతమాత్రమున నీవొనర్చిన శపథ మూరకపోవుననియే యోచితివా? కొమరుని వధింప నిష్టమే లేకున్నఁ బోలుతనే వర మీయలేదని నుడువుము.

(రాజేమియుఁ బలుకక యూరకుండును)

సం — (మోహిని సామీప్యమునకుఁ బోయి) అమ్మా! పుత్త్రభిక్ష పెట్టుము. నన్ను సేవ చేయుమన్నఁ జేసియుండలేనా? ఏమూలకైన నొదుంబడి వర్తించు మాయెడ నింతకాఠిన్య మేలజనించెను? తల్లీ! మాతప్పుల మన్నించి కావుము.

మో — ఊడిగములఁ జేసితినని యెత్తిపొడుచుచుంటివా? చేయవలసి వచ్చినవేళఁ జేయకతప్పునా?

చం—అయ్యా! [illegible]

సీ: [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

గీ: [illegible]

[illegible]

[illegible]

[illegible]

(అని [illegible])

[illegible]

[illegible]

చం—అయ్యా! [illegible] చెప్పు?

[illegible] తెలియదు.

చం—నీ[illegible] తల్లీ!

[illegible]

చం—[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] ఇప్పుడీ [illegible] నడిచిన [illegible] దిక్కు
[illegible] తినిరిదా
[illegible]
[illegible] నిన్నువనేల ? రాజ
[illegible] ఏమైన
[illegible] నిర్భయముండ లేదని
[illegible]

చం—హా! పరమేశ్వరా! నీకును శత్రువులైతిమా? భక్తపరాధీనా! భక్తులం గాచుటయే నీకుం గర్తవ్యము గాదా? దీనసంరక్షకా! దీనుల రక్షింపం జాలవా? లేక లేక యొక్క పుత్రకునిఁ జేసి, వెన్నినోములనోచి తుదకీ పుత్రుని భవత్కృపను గని [illegible] ? హా! మృత్యుదేవతా! నాకు [illegible] బాలుని [illegible] యముకుని చేత [illegible] ఘాతకము [illegible] నాకుం బుత్రభిక్ష పెట్టుము (మూర్ఛపోవును).

[ప్రవేశము:— [illegible] భక్తాంగనలు.]

భ—[illegible] (తనలో) ఏమీ! [illegible] (దగ్గరకు [illegible]) [illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

(ధర్మరాజు జేయును బ్రత్యుత్తరమీయక విచారించుచుండును.)

సం—(కుమారుని జేరఁదీసి) హా! కుమారా! నేఁటితో మనకు
ఋణము చెల్లెనా?

సీ॥ చిన్నికుమార నీ । చేతులారఁగను
[illegible] । ప్రేమతోడ
నాముద్దులనయ నీ । నయనానారఁ జేయ్యకు
ముద్దుముద్దులాడి । మురియుచుంటి
నాగోము కంటె హా । నాకుమారుఁడవయ్య
పంచప్రాణములందుఁ । బరఁగుచుంటి
తనయుఁడ రమ్మంచు । దరిఁ జేరఁబిల్చియు
నాహారమిడుచుంటి । నధికప్రేమ
గీ॥ అట్టి నిన్ను నేఁడాదిగ । నెవరిఁజూతు
వెక్కి నెవ్వరి ముద్దాడి । వెలయుచుందు
వెన్నెవ్వరి జాయుగఁ । బిలుచునయ్య
హా! [illegible] । హాయనుచును.

ధ—తల్లీ! ఏమి? నన్ను వీడఁదగు కార్యము లేమి సంభవించెను.
జననీ! నిన్ను వదలి యొక్కనిముసమైన మనియుండఁగలనా?
కాన బ్రతికియున్నంతవఱకుఁ బాయనని నమ్ముమమ్మా.

సం—అక్కటా! ఏమి ము[illegible] యీపాప [illegible]
జేసి యీనముపిని నిలువనోపుదుము.

ధ—(తలంచి) [illegible] నాజననీజనకులు విచారసాగరం
బున మునింగి ప్రత్యుత్తర మీయఁజాలకుండిరి. [illegible] వెలి
సిన కారణంబు [illegible].

మా—యమధర్మా! [illegible] మొక సేవకుని [illegible]
వెలిసి వచ్చితిని. నీ [illegible] కోరరాని కోర్కెఁ గోరెదను

ధ—ఏమది ?

మం—మహారాజులు, రేపు దశమిదినమగుటచే నేకాదశీవ్రతదీక్ష నెలకొల్పంబోవుచునని, యీ రాత్రియందు నీ సవితితల్లితో నుండిరనట.

ధ—అమ్మగారు వచ్చిరా ?

మం—ఆమె నలతగనున్నదట.

ధ—అయ్యో ! కారణమేమి? ఇదియూ నాజననీ జనకుల విచార కారణము?

మం—అది కాదు.

ధ—ఇంకను ఏమి?

మం—ఆపట్టు పీఠమని యెన్నియో రీతుల బ్రతిమాల—

ధ—ఏమిజరిగినది?

మం—ఆపట్టును వీడి, మీ శిరమును ఖండించి యీయవలెనని కోరెనట.

ధ—(సంతసముతో) ఇంతమాత్రమునకే వీరు చింతిలనేల? (జనకుని కడకేగి) నాయనా! అన్నియు నెఱిగిన మీరలే యిట్లు భిన్నాభిప్రాయములచేఁ గుందుచుండ నేమనువాఁడ? ఈ లోకమే యశాశ్వతము కాదా? మృత్యువు సమకూరిన వేళ నాప నేరికి వశమగును? ఆ భూతవ్రాతను ద్రోయ మానవమాత్రుల కగునట? పుట్టిన ప్రతిజీవియు నేఁడో రేపో, గిట్టుట సహజమే కదా. మీకు బుద్ధులుగఱప నే నెంతవాఁడను? సర్వసంపదలు నాశనమైన నగుఁగాక. తుదకు జీవముతో పోవుకాలము ప్రాప్తించినఁ బ్రాప్తించుఁగాక. సత్యమును మాత్రము వీడ రాదు. అదియే భుక్తిముక్తి ప్రదాయకము. నిరతము కాపాడవలసినది యదియే; అన్నియు నశాశ్వతములగును గాని, దీనివలన నిహమందుఁ గీర్తియుఁ బరమందు ముక్తియుఁ జేకూరును.

ధైర్యమును వీడకుండు. ఏకాదశీవ్రతమును మానకుండు. సత్య వాగ్దీక్షను మఱువకుండు. ఏనాడు కానికార్య మాచరించుట లేదు. ఇందువలన నెవ్వరును ప్రార్థింపను. నాభక్తి కోరికను దీర్చుడు. సంసిద్ధుండనై యుంటిని. ఒక్కవేటున నాశిరమును ఖండించి ఖ్యాతి వహింపుడు.

రు—ఓ పంచభూతములారా! భూమ్యాకాశంబులారా! సకల దేవతలారా!

సీ. మోహావారధి మగ్నుడ | మోహినీ ప్రేరిత
శపథమొనర్చితి | సతిని సుతుని
మన్మథాగ్నిని గూలి | మఱచితి రాజ్యముకూడఁ
జూడనైతిని యింత | చుల్కనయ్యె
పట్టపుదేవిచేఁ | బడఁతికి నూడిగ
ములను జేయించితి | మూర్ఖుడనగ
అతివ మీఱఁగ లేక | యంతఃపురముఁ గాను
చరియింపనైతిని | చపలబుద్ధి
గీ. తుదకు నిటులయ్యె బ్రతుకంకఁ | దుఃఖమయ్యె
వ్రతముఁ జాలింప వలెనంచు | వనితకోరె
సమ్మతింపక వేడఁగ | స్వాంతమందు
మాన్యమనకను కోరెను | ద్రుంచ సుతుని.

అయినను,

గీ. సత్యవాగ్దీక్ష నెఱపంగ | సాహసించి
కన్నపుత్రుని వధియించి | కాంతకోర్కెఁ
దీర్పనెంచితి నిప్పుడే | దివిని జేర్చి
కావుఁడీ బాలు నిత్యము | గరుణఁబూని.

(విచారమునుపడి) ఆహా! ఏమినాభాగ్యము. ఇట్టి ధీరచరితుండగు పుత్రుని గనుటకంటె మోక్షమేమి? తనయా! చింతలన్నియు నణఁగెను, సంసిద్ధుఁడవుగమ్ము. (అని ఖడ్గమును జేఁబూని) సేవకా!

సే.—మహాత్మా! ఏమియాజ్ఞ?

ధ.—నీవేగ, మోహిని నిటకుఁ దోడ్కొనిరమ్ము.

మం.—(తనలో) ఏమి? వీరిసాహసములు! ఇట్టి మహాత్ములెందైన నుందురా? వీరిఁ గనులఁ గాంచుచు, నిత్యము సేవించుటచే, నెంతయు ధన్యుఁడనైతిని.

[ప్రవేశము:—ధర్మాంగదుని భార్య చంద్రరేఖ]

చం.—(దుఃఖముతో నాథుని పాదములపైఁబడి,) నాథా! నన్నెవ్వరి పాలొనర్చి పోవనెంచితి? ప్రాణేశ్వరా! మిమ్మువీడి యొక్క క్షణకాలమైన మనియుండఁజాలుదునా? ఆ మోహిని మీపాలిటి రాక్షసి యయ్యెనా? అయ్యో! నాకింకేమి తెరువు? ప్రాణనాథుని బాసి యెట్లుజీవింపఁగలను?

సీ. నాథ నాతను వింక । నడుపంగ శక్యమే
 బాసిపోవఁగ నెట్లు । పాడియయ్య?
ప్రాణేశ పతులకు । బాధలఁ గలిగింపఁ
 గలనైన నోచనే । కరుణ హృదయ
పరచింత నెపఁదాల్చి । పాపంగఁ జూచియు
 నిపుణులఁ బంపుచున్న । నుంచిపకట
విడనాడఁగఁదగు । చిత్రతఁ జేర్చుచు
 బోషింపఁ జూతువె । పుణ్యచరిత
గీ. అట్టి నీకిట్టి యిక్కట్లు । పట్టె నేఁడు
 కారణం బేమొకో నాథ । కాంతుఁబాసి

యెట్టులోర్వంగ వశమగును నిల వసింప
వెంటనంటెద మిమ్ముఁగూడి నిలుప సింక.

హ—ప్రాణేశ్వరీ! ఇవేటి పల్కులు.

గీ॰ ఒకరుచేసిన పాపంబు నొకరికంటునే
కట్టికొనుపంగఁ జాలునే కాంత నాకు
దివికి బోవంగ సమయము దేవదేవు
నాజ్ఞ దాఁటంగ వశమౌనె యతివ మనకు?

ఈ మాయాప్రపంచంబున నున్నంతకాలమే మనకు సంబంధముకాని, యిచ్చోటును బాసిన నెవరికి వారే యనుమాట వినియుండలేదా? ఇదియునుగాక, జనకుని యాజ్ఞానుసారముగ వర్తించి యాతని కట్టి యపవాదములను మాఁడకుండఁ జేయుట నాకుఁ గర్తవ్యము. ఈరూపమున మృత్యుదేవత నాదరిఁ జేరనున్నది. ప్రాణియును, తొల్లితా నొనర్చిన కర్మానుఫల మనుభవించునందాక, యాప్రపంచమునవర్తించుచు, మోహాంధకార నిమగ్నులై, యాచరింపరాని దుష్కార్యముల నాచరించుచుఁ బలుకరాని యసత్యములఁ బల్కుచు వర్తించి, తుదకుఁ బోవువేళ నొక తృణమైన వెంటఁ గొనిపోవఁజాలక యేగును. ఇదియేమాయ. సర్వము దనవశమేయనియు, తానుండెడి నిత్యమనియు నెంచి వర్తింపకున్న నింక ప్రపంచక వ్యాపారములు జరుగుట కలవమునా? ఎన్నిప్రాణులు లెక్కకు మిక్కుటంబై యొందు జనించుటలేదు. వాటిలో నెన్ని గిట్టుటలేదు. పుట్టుటయు, గిట్టుటయు సహజమేకదా. అట్టివేళ నింకొకరికై యొకరు చింతిల నేమి ప్రయోజనము? కాన, నీవింక ధైర్యమును బూని నిత్యమా సర్వేశ్వరునిచింతనే మదిఁదాల్చి వర్తించుచుండుము. అదియే యిహపరలోకముల కంటకిని యాధారభూతమగును.

చం—అయ్యో! ప్రాణేశ్వరా! ఇవెక్కడినీతులు? ప్రాణనాథుఁడు

లేనిపాతకమైన యేరీతిఁ జరింపఁదగునా? ఇంకేమిదిక్కు? మహాత్మా! మిమ్ములఁ జంపింపఁ బూనుట కానను మీ రొనర్చిన యుపకార మేమి? అగును. దుష్టపరివర్తకుల కవన్నియును గావలయునా? తను పనియే తా మొనర్చుకొను నెంచుదురు కాని, యితర చింతలు వారి కేల?

ధ—సఖీ! ఈరీతి నాతల్లిని నిందలఁ బెట్టుట తగునా? ఆమె దోస మిం దేమికలదు?

చం—నాథా! మీకు తల్లియా! తల్లియా! తల్లి కాదు. నోట వైచుకొన నిచ్చోటఁ జేరిన పిశాచము.

ధ—(తనలో) ఈవనిత కీవార్త నెవ్వరెఱింగించిరో గదా! ఈమె సుఖ మనుజూచి సహింపఁజాలకున్నాను. ఎన్నిరీతుల బోధించినను వినకున్నయది. (ప్రకాశముగా) ఎవ్వరచ్చట? ప్రాణేశ్వరీ! విచారింపఁదగు సమయముగాదు. ఇంకనున్నంత కాలమే యొకరి కొకరు బంధువులుగాని, పరలోకమునఁ గూడ నట్లగుదురు? భగవదాజ్ఞను మీరెడువారుందురా? కాన, విచారము మానుము.

[ప్రవేశ మొక దాసి]

ధ—ఈకాంత నవలకు దోడ్కొని పొమ్ము.

చం—హా! నాథా! ఇదియే మనమాపులకుఁ గడసారియా? అపలసం బొమ్మని యాజ్ఞాపించుటు కేనొనర్చిన మహాపాతకమేమి? (అని దుఃఖాశ్రుముంచి దాసితోనిపోవును)

[ప్రవేశము:—మోహిని]

రు—(మోహినికాళ్ళపైఁబడి) దేవీ! పుత్రభిక్ష పెట్టుము. నన్ను సేవ సేయమన్నఁ జేయుతేదా? ఎండలనైన నెండంబడి వర్తించుమా

తొందర నిట్టికొంత్రేమేల జాగుచేయదు. తల్లీ! మాయపరాధములు మన్నించి
కాపుము.

మో—రాజా! ఏమిది? నిన్నునబలి, యీపాపము నాకు నప్పగించితివా?

రు—ఇంక దానిని వేయకుము. అన్నిజనుల నడుమ నొక్కొంటనే నుంచుగ సీతని
వధించి, వ్రతము చెల్లించుకొని, పితృ ఋణమును దాని సమస
రింపుదము. శ్రైర్యమూనుము. (కుమారుని గాంచి) పుత్రికా!
యిటువచ్చి నిలువుము. ఇదే వేళ?

ధ—(భక్తితో దైవములను ప్రార్థించుచు శిరమును వంచుచు.)

సీ. శరణు నైరింపు తప్ప ॥ నే నెరుంగ
చేయదియును భక్తి ॥ చిత్తచోర
తండ్రి ధర్మాశిక ఖంగింబు ॥ తెగ లకుండఁ
గావు మీశ్వర దేవేశ ॥ కరుణా హృదయ.

(అని కన్నులుమూసి సిద్ధపడుచు)

ర—(ఖడ్గమును పైకెత్తి)

గీ. ఏను నిందితము సత్యంబు ॥ నందియున్న
నడుని భక్తిని నుతియుసక ॥ నడచుచున్న
సురజాతుని నదనేన ॥ మెఱయకున్న
నాకు నేగిన సీతల ॥ నరకములనుచు.

[బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ప్రత్యక్షమగుదురు.]

[నారదుడు వచ్చును]

వి—రాజా! రాజా! ఆగుమాగుము (అని చేతఁబట్టుకొని) నీ భక్తి
కెంతయు మెచ్చితిమి. ఈ నారదుని సంశయంబునుదీర్ప, నీ
బ్రహ్మ, మోహినిని సృష్టించఁజేసి నీకట్టి యుగములు ప్రాప్తింపఁ
జేసెను. నీఖ్యాతి యెల్ల వేళలం బ్రకాశించును గాక.

రు—ఆహా! నేనెంత ధన్యుఁడనోకదా. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల గను
లం గాంచు మహాభాగ్యము లభించెను.

సీ. జీవుల సృష్టించి । పెంచుచు మాపెడునట్టి
ధాతను గాంచియుం । దరలనయ్యో
గాంచితిని జీవులం । గనికరమున బెంచు
నామహా విష్ణుని । నరయనయ్యో
బ్రితికాలమునందుఁ । బ్రోధ్వనల్ గైకొని
విషము మ్రింగినయట్టి । వేల్పునింపుగ
గాంచెడు భాగ్యంబు । కలిగెనే నేనట్టి
పుణ్యంబుఁ జేసితో । పూర్వమందు

గీ. గనులపండువు నాగను । గనికరమున
ననతరించిరి నీరలు । యవని నేడు
ఏమిభాగ్యంబు నిద్యోస । నింతినలని
గాంచగల్గితి గొంచమే । గవకు నేను.

గీ. వెలుగదయో మోచ నావాలి । వేల్పులయ్యా
మాయబుద్ధిని విడిచి । మాగుపయయ్యో
గాక, నిందలు నా కమాటలు । గనులఁగాంచ
నిట్లు చేసినాడ దలపంగ । నేనెకాని.

(అని అందఱకు నమస్కరించును).

మ—రాజా! నీభక్తికి మెచ్చితిమి. కొలఁదికాల మీభూమి సకలభోగం
బులఁ దులదూగుచుఁ గడకు విష్ణులోకమును జేరఁగల్గుదువు.
నీకు వలయు కోర్కులుకోరుము: (అనివరములనీయ సిద్ధమగుదురు)
రు—మహాత్మా! నాకేమియుఁ గోర్కెలు లేవు. అయిన నిట్లుగఁ గాక.

ప్రజలు సుఖముల నెప్పుడుఁ బొదలుఁగాత
దైవభక్తిని నరులెల్లఁ దనరుఁగాక
ధరణిఁ బాలించు నృపతియు ధర్మబుద్ధి
వెలుఁగొందుత పరమేశ! యిమ్ము వరము.

బ్ర, వి, సు—తథాస్తు. తథాస్తు. తథాస్తు


(అని నిష్క్రమింతురు.)

మో—రాజా! నాతప్పుల మన్నింపుము.

రు—(చేరఁదీసి) నీయందేమియును దోషములేదు.

(మంగళ హారతి పాడుచుండ తెర పడును.)





శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

మోహినీరుక్మాంగద

లేక

ఏకాదశీ మహాత్మ్యము.



షష్ఠాంకము.



రాజాంతఃపురము.

[ప్రవేశము:—రుక్మాంగదుఁడు, మోహిని]

మో—నాథా! నాతప్పుల నిప్పుడైన సైరించి, కోపాగ్ని నెదఁదాల్ప కుందురుగాకయని కోరుచుంటిని.

రు—ప్రాణేశ్వరీ! ఇంతవఱకు నీమాయలనన్నిటిని గ్రహింపనేరని వాఁడనగుటచే, నీచర్యలన్నియు సత్యములని యెంచుకొని, మూఢచిత్తుఁడనై, యట్టిపనిందల పాలొనర్చితిని సైరింపుము. నిన్నపవాదముల పాలుచేయుటయేగాక, నే నత్యంతదుఃఖమును బొందియుండలేదా? దేవతలమాయఁ దెలిసికొన నెవరికి సాధ్యమగును? ఏదియెటులున్నను నీమూలమున నాబ్రహ్మ, విష్ణు, మహేశ్వరులఁ గనులఁగాంచి సంతసంబునొందు మహాభాగ్యముసఁగొంటెను.

మో—అందు నాదగు సాధ్యమేమికలదు? అదియుఁ దా మొనర్చిన పుణ్యకార్యములయొక్క ఫలితమే. తమకు భార్యనైనందుల

కేనును ధన్యురాలనైతిని. ప్రాణేశ్వరా! రుక్మాంగదునివంటి ధైర్యశాలి నింకొకనిం జూడ నసాధ్యముకదా. మీరెల్లరుం జింతాంబుధిని మునిఁగియున్నను, యించుకయు వెఱువక, పితృవాక్యపరిపాలనకై ప్రాణముల నీను సంసిద్ధుఁ డయ్యెనుగదా. చిఱుత ప్రాయపువాఁడైనను యెంతటి ధీశాలియో చూచితిరా!

రు—అందువలననే సదయహృదయులగు పుత్రులను గనిన తల్లిదండ్రుల కెట్టిచింతలును లేక, తుదకుఁ బుణ్యలోకంబులఁ బొందఁ జాలుదురుకదా. కాని, కామాంధులెల్ల నిజములఁ దెల్పుట సత్యము సుమా!

మో—(దరహసిత వదనమున) ఔను సంసారులకే కదా!

రు—అనుభవశాలినగుటవలననే యింతగ నుడువుచుంటిని.

మో—తుట్టతుద కామమోహపారధిని మునుంగుటవలననేకదా యిడుమల నన్నిటిని గడచి, సత్యవాక్పరిపాలురని వన్నెకెక్కు భాగ్యము లభించినది.

రు—కీర్తికేను, యశకీర్తికైనను గారణభూతురాలు వనితయే కదా

మో—పేరునకుమాత్రము వనితలుకాని, చేయువారు పురుషులే.

రు—తప్పో! మఱచితిని. ఇప్పుడేను సభామంటపమున కేగి రాజకార్యములఁ జూడవలెను. మంత్రులు మొదలగు నుద్యోగులందఱు నాకై వేచియుందురు. పోయివచ్చెదను.

మో—చిత్తము. తమ కెదురాడి వర్తించు కాలముసమీపించినది. ఇంతటి నుండి మాయిష్టానుసారమే వర్తించెదర

(రుక్మాంగదుండు నిష్క్రమించును.)

మో—ఆహా! ఈరాజేంద్రుం డెన్నిరీతుల నిక్కట్లఁగూర్చి బాధించినను మానవుఁడగుటచేఁ గొంతత నించుక విచారించెనే కాని, యే వెఱపును లేక యేకాదశీ వ్రతమును వీడకున్న సందుల

కోడఁబడక, పుత్రుని జీవములఁగూడ నీయ సిద్ధపడెను ఆ ధాత
నేనిందులఁ దప్పక జయముఁ గాంచెదనని, నన్ను నన్ని కార్యార్థము
స్వీకరింపఁ జేసెను. తుదకవన్నియు వ్యర్థమై యపజయమే ప్రాప్త
మయ్యెను. భర్తృపరాభవమునకన సైతఁ దేకదా. ఎట్టియాపదలైనఁ
బూర్వజన్మార్జితంబగు కర్మఫలమని తలంచుచుండెనేకాని
సత్యవాక్యమును విడవమ్మను గదా. ఇఁక నాపతివ్రతా శిరో
మణియగు సంధ్యావళీదేవిమాట వేఱుగఁ జెప్పనేల? నాథుని
కోరికఁ దీర్ప నెంచుటయే సతులకు ధర్మమని యెంచి, రాజాధి
రాజునకుఁ దాను నొకపత్నియయ్యు, నీచమని యెంచక, నాకు
నూడిగములఁ జేయ సిద్ధమయ్యెను. అతివలకింతకన్న నెక్కుడు
భాగ్య మేమికావలెను. పతియే సర్వసంపదలని యెంచునట్టి
నాగరిక స్త్రీమణు లెంతమైనఁ గొఱంతలుండునా?

(నిష్క్రమింతురు.)

సభామంటపము.

[మంత్రి వెంబడిగను నుద్యోగులుండఁ బ్రవేశము రుక్మాంగదుఁడు]

రు—సచివవరేణ్యా! ఇంతదనుక రాచకార్యములెల్ల నొక్కమూల నుంచి, యుపేక్షితుఁడనై యుంటిని. ఇప్పుడు చేయవలసిన పను లెవ్వియో తెల్పుము.

మం—ఆర్యా! తామిందుఁ జూడకున్నట్టి కొఱంతలు లేకుండ, శక్తి కొలఁదిని నడపుచున్నాఁడ.

రు—మంత్రివర్యా! నామనసు నొకకోరిక గలదు. దానినిగూర్చి నీతోనాలో చింప నెంచితిని.

మం—ఆజ్ఞకు బద్ధుఁడను గాని, తమకన్న నెక్కుడుగ నెఱుంగుదునా? నాయందట్టి వాత్సల్య ముండుటచే నింతఘనముగఁ జూచు చున్నారు.

రు—గుణములనుబట్టి యెవ్వనినైనఁ బూజింపకతప్పదు.

మం—తనయునందుఁగల యోగ్యతేమి?

రు—తెల్పెదను వినుము:

సీ. [illegible]

వినుత యశోన్నైన నా కని । వంటి పుడుక

మానసవృత్తినిఁ జరియించు । మనసుపుత్త్రి

విధియె నాకొక్క విభుఁడయ్యె । యెంచిచూడ.

ఎన్నిశాస్త్రపఠనము లెన్నిఁ గాలము వ్యయపఱచినను నిరర్థకమే కదా? ఇది యుగాక, సచ్చరిత్రుఁడును, శీలవంతుఁడును, రాజ్యభారము వహింప సమర్థుఁడును నగు పుత్త్రుఁడుండెనుగదా.

మం—రాజా! మీకు దెలియని ధర్మములుగలవా? అయినను నింకను

గొంతకాలము ధర్మానువర్తనులై,

గీ. పాలనంబునఁ గీర్తియు । బడయుఁడు గాక

పిదపఁ జరియింపవచ్చును । వెనుక యొకటి

వీడశక్యంబె మాకును । విబుధ మిమ్ము

తనివిదీఱునె మీ సేవఁ । దనరుచుండ.

ఆ ధర్మాంగదుఁడైనను రాజ్యార్హుఁడే.

రు—ఇప్పుడే యాతని రాజుగఁ జేసి, కొంతకాలము కనులఁగాంచి సంత

సించి, పిమ్మట నేపోయెదను.

మం—చిత్తము.

రు—ఒకమా ఱాతనిఁ గూడఁ బిలువనంపుము.

మం—మంచిది. సేవకా!

[ప్రవేశము—ఒక సేవకుఁడు]

సే—దేవా! ఏమి సెలవు?

యం—సెలవిచ్చె, యమరాజు ధర్మాంగదుని రాజుగారియాజ్ఞను దెలి
యఁజేసి నెమ్మదిగా వధ్యస్థానమునకుం గొనిపోవును.

సే—చిత్తము. (అని నిష్క్రమించును)

రు—ఆహా! సాహసకర్మ మేమనవచ్చును?

సీ. గండ్రగొడ్డలిఁ దానె ! కడిమి పరశురాముఁ
డౌరా! ధైర్యమౌరా ! యెన్నడైన
పరిపరిచెవుల ! వంతలఁ గాంచిన
సుస్పష్టి మహాత్ములు ! నోర్వఁ బొచ్చె
పాటిఁ డే యుత్తమునకు ! ధాత్రిఁ బొలఁ గాదంచు
నభిమానమున దానె ! ధారుణిని యు
సుతుఁ దాల్చి వెసఁ దన ! మానసమ్మున దాను
తల్లి నొప్పింపఁగఁ ! దలఁచెఁ గాని

గీ. అదియు మానవమాత్రుల ! కలవియగునె
యిట్టి వాత్సల్య మింకెవ్వ ! రెఱిఁగిరి సుతుని
గాంచ వెన్నుని సుదర్శన ! కరముల నేత్రి
కడగుత్తిన సుభ్రకుల ! కల్గు గాదె.

మం—మహాత్మా! యిత్తఱి నెట్టి వేడుకఁ జెప్పెదరు నీటి యౌచిత్యము?
తెలిపింపుమిల గుణములు ననుసరించినచో వారి సంతానములును
నవ్వకవ్వ ముండును. ధర్మాంగదునకు, శ్రీరాముఁ డగు తమకుఁ
బుత్రుండై యున్నవాఁడ నేఁటికనిట్లు వర్తించును? మిమ్ముల
ననుసరించుచున్నాఁడు. మాతనిసుచరితయును ప్రసిద్ధమై యుండును.

[ప్రవేశము:—ధర్మాంగదుఁడు.]

ధ—జనకా! నమస్కారము.

రు—ఇష్టకామ్యార్థ సిద్ధిరస్తు. కుమారా! రమ్మిటు కూర్చుండుము.

ధ—(ఉచితాసనమాసీనుఁడై) ఆర్యా! నన్నింత త్వరితముగఁ గబురు
నంపిన కారణమేమి?

రు—త్వరితకార్యము చెప్పవలయును తెల్పెద.

ధ—మరెందులకుఁ గబురంపితిరి?

రు—వినుమా!

గీ. ఇంతవఱకును రాజునై యెల్లలను నడపి
కష్టసుఖములఁ గాంచితి నేను జగతి
పాలనంబును నేఁటితోఁ బాయఁగ నెంచి
మోహనివృత్తిని బడసి కామనసుకర్త.

అందుచే, నిఁక నిన్ని రాజ్యమున కధిపతిగ నొనర్చి, కొంతకాలము నేనులంఘించి, సంతసించుచుఁ దుదకు తపమాచరింప బుద్ధిపొడమెను. ఇందునకేమియు నాక్షేపణములఁ దెలుపక నాకోరికను దీర్పుము.

ధ—తండ్రీ! ఇంత త్వరితమేల?

గీ. పాలింపఁ బైనఁ దమ జాలమునకు వలదె జనక
భోగములు గాంచి రాజ్యంబు పాలించి తనర
నెట్లు తలఁచితో చెప్పుమీ యిందు నన్ను
శక్తుఁడనే నాయఁ జాలనే సచ్చరిత్ర.

రు—నాయనా! అట్లుకాదు. ఎన్ని తరాల మహాపురుషుల నీరీతి రాజ్యభోగంబు లనుభవించుచున్నారు. మహేశనపరి, శ్రీమన్నారాయణుని మఱచినవారా? ప్రతిజీవియుఁ బుట్టుటయు, గిట్టుటయు సహజమగు వేళఁ గొంతకాలమింతవఱకు సకలభోగము లనుభవించి పిదపనైనను జేసిన పాపములను దహింపఁజేసి ముక్తిమార్గమును భగవత్పాదారవిందసేవ జేయనక్కఱలేదా? కావున నన్ని జన్మములొందినను నిరర్థకమే కదా. కాన, నా యభీష్టార్థములు నెఱవేర్పుము.

ధ—సర్వమెఱింగిన తామే యిట్లాజ్ఞాపించిన నేనేమనువాఁడ? నాయభిప్రాయమును వెల్లడించితిని. పిమ్మట మీచిత్తము.

రు—ఇందుల కేవాఁడుం బడక తప్పదు. (మంత్రినిఁగాంచి) సచివోత్తమా! శాస్త్రజ్ఞుం బిలువనంపి, సుముహూర్త మేర్పాటు చేయించి, యివ్వార్త నెల్లరకుఁ దెలియునట్టులఁ జాటఁబంపుము.

మం—చిత్తము. (అందఱు నిష్క్రమింతురు.)

(తెర పడును.)

సంధ్యావళీదేవి యంతఃపురము.

[ప్రవేశము:—చెలికత్తెలతో సంధ్యావళి]

సం—చెలులారా! ఈనాఁడు నానాథుఁ డిం దేతెంచెదనని యింతకు మున్నే కబురు నంపియుండెను. ఇంకను రాకుండుటకుఁ గతం బేమియో ?

చె—అమ్మా! ఈదినమునఁ గ్రొత్తయేమి? ఆమోహినిదేవి సెలవియ్యవలదా?

సం—మన మట్లామెను నిందింపరాదు. ఇంతవఱకును, యామె యాచరించిన పనులన్నియు, నా నాథాజ్ఞచే నొనర్చియున్నట్లు వినియుండియు, నిందింపఁదగునా?

చె—కాకున్న, రాచకార్య పర్యాలోచనాపరులై యుండు నింతక తడవైనదేమో ?

సం—అయినఁ గావచ్చును. అయినను వారి యాజ్ఞానుసారము నేను వేచియుండవలెనుగదా. (ఏమియో వినునట్లు లభినయించి) అదేమీ! ఏదియో చాటింపువలెనున్నది.

చె—ఇంకేమున్నది. రేపు దశమికదా. ఏకాదశీవ్రతము నాచరింపవలెనని తెలియఁజేయుటయే యైయుండును.

సం—ఇది ఏకరంగ చేసెదో యింక నెరుగను.

చె—ఏమి చేయుచున్నది ?

సం—సరిగ వినకున్నట్లు చేయుచూ చెప్పుచున్నది!

[ప్రవేశము: [illegible] దాసి]

సం—(దాసిని గాంచి) ఏమే యింత ఆలస్యము ?

దా—(ఆనందమున మాటలాడలేక నత్తినత్తిగా)

చాటిం—చాటింపు—విన—విన లేదా?

సం—ఆనందమును దిగ్భ్రాంతిని కలిగించుచున్నావు.

దా—చాటింపును వినలేదా ?

సం—ఏమది ?

దా—యువరాజుగారిని, రాజ్యాభిషిక్తునిగా జేసెదరట.

సం—(ఆనందముతో) ఏమి ? ధర్మాంగునకు పట్టాభిషేకమా ?

ఎప్పుడు ?

దా—ఎప్పటికో యనుకొందు నేను.

సం—(ఆలింగనము చేసి) చెలీ! ఏమి నా భాగ్యము. కన్న పుత్రుడు సింహాసనారూఢుడై యుండగ కనులారగాంచు భాగ్యము లభించినది. ఇంతకన్న నేమి కావలయును. (దాసిని గాంచి) ఈ సుభవార్తను చెప్పినందులకీ బహుమానమును గైకొనుము. (అని యొక హారము నిచ్చును)

దా—మహాప్రసాదము. అదిగో యువరాజుగారే వచ్చుచున్నారు.

సం—(ముందునకేగుచు) ధర్మాంగా! చేరి ?

[ప్రవేశము:—ధర్మాంగుడు]

సం—(కుమారుని చేరదీసికొనబోవును.)

ధ—అమ్మా! నమస్కారము.

ప్రవేశము:— సభామంటపము.

పట్టాభిషేక మహోత్సవము.

రు:—మంత్రిసత్తమా! మహోత్సవకాలము సమీపించుచున్నయది.
అన్నియును సిద్ధమయ్యెనా?

మం:—దేవా! తమ యాజ్ఞానుసార మన్నియును సిద్ధమయ్యెను.

రు:—విప్రోత్తము లెల్లరు విచ్చేసియుండిరా?

మం:—చిత్తము.

రు:—అయిన నింకఁ దడవేల? పురోహితుని రావించి, నా పుత్రుల లోన
యుక్తుఁడగు ధర్మాంగదునిఁ గూడఁ బిలువనంపుము.

మం:—చిత్తము. సేవకా!

[ప్రవేశ మొక సేవకుఁడు.]

సే:—దేవా! ఏమి సెలవు?

మం:—సేవకా, రాజపురోహితుని బలుకఁ ద్వరితముగఁ దోడ్కొనిరమ్ము.

సే:—చిత్తము.

(నిష్క్రమించును.)

రు:—సచివా! ధర్మాంగదునికిని, యీ రాజ్యాభిషేకమునకుఁ బ్రీతియేనా?

మం:—ఇష్టమనియే, నా పుత్రునివలన వినియుంటిని.

రు:—అగును. మిత్రులెవ్వడ మర్మములు లేక వర్తింతురు గదా.

గీ. ఎట్టివింతలఁ జూచిన నెట్టివారు
చల్లమందురు సజ్జనుల్ దేలుపకున్న
సన్మిత్రంబు లగువారల్ గోరను తాము
శ్రేయ కద్దియు సాధించి చేస్తురిరాలు.

ఆహా! మిత్రబాంధవ్యమునకు కేసరియగువ పెద్దయు సెప్పుట మిత్రేదని నొక్కి
వక్కాణింప వచ్చును. అందులోఁ బరులతపారియము నాఁడె కలిసిన

స్నేహ మెన్నఁడును మఱువ నశక్యము. ధర్మాంగదుఁడు, తనజననితో మిత్రులఁగూడి యాటలనాడుచు సంతసంబును బొందక, యీరాజ్య భారమును బైనిడికొని యెట్లు కాలముఁబుచ్చ నగునని, పలుమారు నుడివియుండెనఁట.

మం—కొంత కాలమువఱకుఁ గష్టముగనే యుండును. అందుల నాశ్చర్య మేమి ?

[సంధ్యావళీదేవియు, ధర్మాంగదుఁడును, మోహినియుఁ, జంద్రరేఖయు, మఱికొందఱు వనితలును, బ్రవేశింతురు.]

ధ—(తండ్రియొద్దకుఁ బోయి నమస్కరించును.)

రు—రాజాధిరాజువై, చిరకాలము సకలభాగ్యంబు లనుభవించుచు మనియుండెదవుగాక. (అని దీవించి మంత్రివైపునకుఁదిరిగి) పురోహితులు వచ్చియుండిరా ?

మం—అదిగో ! వచ్చుచున్నారు.

[ప్రవేశము:—పురోహితుఁడును, మఱికొందఱు బ్రాహ్మణులును.]

రు—(పురోహితునిగాంచి) ఆర్యా ! వేళయైనది కాదా ?

పు—అయినది. ఇకఁ దడవేల?

[ధర్మాంగదుని సింహాసనారూఢునిగఁ జేతురు.]

(బ్రాహ్మణులు, తల్లులు, రాజపుత్రులగు వారెల్ల రాశీర్వదింతురు.)

(మంగళము పాడుచుండఁ దెర పడును.)

సంపూర్ణము.

ప్రమదాపరిణయము

ఇది శ్రీమాన్ అయినాపురపు సోమేశ్వరరావుగారిచే రచియింపఁబడిన 7 అంకముల నూతన నాటకము. ఈ నాటకము పలుమారు పలువురిచే ప్రదర్శింపఁబడి ప్రశంసకెక్కియున్నది. ఇందు ప్రద్యుమ్నకేతు, విజయసేనుని ప్రతిజ్ఞావాక్యములు వినిన, [illegible] గలుగును, [illegible] చదివి యానందింపవలసినదే గాని వర్ణించుటవలన లాభములేదు. కథానాయకయగు " ప్రమద " సమయోచితముగా [illegible] దనివిమీరిన " [illegible] " అని యనకుండ నెవ్వరైన నుండఁగలరా ? చంద్రికేతుని సాహసోదార్యములు గాంచి భయపడవలసినదే, విజయసేనుని ప్రతిజ్ఞానిర్వాహకము గాంచి [illegible] ప్రద్యుమ్నకేతుని దుష్ప్రవర్తనఁ గాంచి ఛీ ఛీ యని [illegible] నాటకము గాంచిన [illegible] బోధపడును. [illegible] ప్రతులు [illegible]. వెల రు 0—10—0

సంగీత

శ్రీకృష్ణరాయబారము

"శ్రీకృష్ణరాయబారం" మనుటతోడనే ప్రతి [illegible] జ్ఞప్తికి వచ్చుచుండును. ఈ రాయబారమును [illegible] నూతనముగా వ్రాయఁబడినది. [illegible] శ్రీకృష్ణుని [illegible] చదివి [illegible] లాభము గానరాదు. [illegible] శ్రీకృష్ణుఁడు [illegible] ధర్మములు విని తీరవలయును. [illegible] వెల రు 0—12—0